ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 03 సంచిక -34 పేజీలు - 8 వెల - 03/- గురువారం21 మే 2026

## టెక్నాలజీతో పాటు ప్రశాంతత ముఖ్యం



ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు ఏపీలో పనిచేయాలి: చంద్రబాబునాయుడు
ఫౌండేషన్ 45 వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
హింసలేని సమాజం, ఒత్తిడి లేని మనుషులు అనే అంశాన్ని బోధిస్తున్నారన్న సీఎం
గ్రామాల నుంచి కొలంబియా వరకు అనిశ్చితి నెలకొంటే చర్చల ద్వారా మార్పులు

**అమరావతి,మే 20 (రిపబ్లిక్ న్యూస్):**
ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పని చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీ రవిశంకర్ గురూజీ జన్మదినోత్సవంతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ 45వ వార్షికోత్సవంలో పాల్గొనటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు.కేవలం ఓ ముఖ్యమంత్రిగానే ఇక్కడికి రాలేదని, ఓ భారతీయుడిగా, గురూజీ బోధనల్ని అనుసరిస్తున్న వ్యక్తిగా ఇక్కడికి వచ్చానని పేర్కొన్నారు. **మిగతా 2లో...**

## గంగమ్మకు పట్టు వస్త్రాలు



అనంతరం మార్గం మధ్యలో
తాటిముంజలు తింటూ గీత కార్మికులతో
ముచ్చటించిన సిఎం చంద్రబాబు



## కుల గణన చేయొచ్చు

కులగణనపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు
జనగణనలో భాగంగా కులాల లెక్కింపు చేపట్టడానికి సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్
కులగణనకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను కొట్టేసిన ధర్మాసనం
పథకాల అమలుకు కులగణన ఉపయోగపడుతుందని వ్యాఖ్య



**ఢిల్లీ మే 20 (రిపబ్లిక్ న్యూస్):**
దేశంలో కులగణనప్రక్రియపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. జనగణనలో భాగంగా కులాల లెక్కింపును చేపట్టడానికి న్యాయస్థానం లైన్ క్లియర్ చేసింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు ధర్మాసనం, వాటిని పూర్తిగా కొట్టివేస్తూ ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కులగణన అనేది పూర్తిగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, **మిగతా 2లో...**

## బయోమెట్రిక్ అక్కర్లేదు..



రేషన్ పంపిణీపై మంత్రి నాదెండ్ల కీలక ప్రకటన
ఏపీలో రేషన్ పంపిణీకి డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) విధానం అమలు
విజయవాడ, విశాఖపట్నంలలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం
ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు సన్నబియ్యం బదులు స్టీమ్డ్ రైస్
2 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం కొనుగోలుకు కేంద్రం అంగీకారం
మిలటరీ క్యాంటీన్లలో అరకు కాఫీ విక్రయానికి ఎన్‌సీసీఎఫ్ ఆమోదం

**ఢిల్లీ మే 20 (రిపబ్లిక్ న్యూస్):**
ఏపీలో రేషన్ పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం కీలకమైన మార్పులకు శ్రీకారం చుట్టనుంది. ఇప్పటివరకు ఉన్న విధానానికి భిన్నంగా, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) ద్వారా సరుకులు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆహార, **మిగతా 2లో...**

## తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు...

పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత
తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు
రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని హెచ్చరిక



తెలుగు రాష్ట్రాల్లో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

సైబర్ క్రైమ్ నియంత్రణపై సమగ్ర నివేదిక
ఫోరెన్సిక్, డేటా సెంటర్లను పెంచాలి
ప్రభుత్వాదాయంపై గండికొట్టే వారిపై విజిలెన్స్
పోలీస్ ఉన్నతాధికారులతో భేటీలో సిఎం రేవంత్



**హైదరాబాద్,మే 20 (రిపబ్లిక్ న్యూస్):**
డ్రగ్స్ బాధితుల కోసం ప్రత్యేక డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ ఆర్‌డి బోధి పెవిలియన్ లో పోలీస్ సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి,డీజీపీ సీవీ ఆనంద్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ,అదనపు డీజీ లు,పోలీస్ కమిషనర్ లు **మిగతా 2లో...**

## పర్యాటక రంగానికి ప్రోత్సాహం

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్



**అమరావతి,మే 20 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు విదేశీ ప్రయాణాలు తగ్గించి.. దేశీయ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఇంధన పొదుపుతో పాటు విదేశీ ప్రయాణాలు తగ్గించాలని **మిగతా 2లో...**

## 'మోదీ దేశద్రోహి'..

ప్రధానిపై రాహుల్ వివాదాస్పద వ్యాఖ్యలు
రాయ్‌బరేలీ సభలో ప్రసంగించిన రాహుల్
మోదీ, అమిత్ షా దేశద్రోహులని వ్యాఖ్య
రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని విమర్శ
పెట్రో ధరలు పెరుగుతాయని అంచనా
రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ



## బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించండి: నారా లోకేశ్
కర్నూలు, ఏఎస్ఆర్ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెడతాం
డీఈవోలు, ఏపీసీలతో సమీక్షా సమావేశంలో మంత్రి లోకేశ్

**అమరావతి,మే 20 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా అధికారులు కృషిచేయాలి, ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో డీఈవోలు, ఏపీసీలతో మంత్రి సమీక్షించారు. కాకినాడ జిల్లాలో అప్పర్ ప్రైమరీ స్కూల్స్ లో స్టూడెంట్, టీచర్ యావరేజ్ అటెండెన్స్ తక్కువగా ఉంది. దీనిపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, మధ్యాహ్న భోజనం వినియోగంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. అపార్ ఐడీ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచారని మంత్రి ప్రశంసించారు.
**మిగతా 2లో...**



# గంగమ్మకు పట్టు వస్త్రాలు

## అనంతరం మార్గం మధ్యలో తాటిముంజలు తింటూ గీత కార్మికులతో ముచ్చటించిన సిఎం చంద్రబాబు

**కుప్పం (చిత్తూరు జిల్లా) : మే 20 (రిపబ్లిక్ న్యూస్):**
చిత్తూరు జిల్లా కుప్పంలోని శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీసమేతంగా బుధవారం దర్శించుకున్నారు. గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూలను నైవేద్యంగా అందించారు. ఉండవల్లి నివాసం నుంచి ముఖ్యమంత్రి ప్రత్యేక హెలికాప్టర్లో ఉదయం 10.30 గంటలకు తుమిసి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని అక్కడి నుంచి శాంతిపురం మండలం శివపురంలోని తన నివాసానికి వెళ్లారు. తన సతీమణి నారా భువనేశ్వరితో కలిసి 11.30 గంటల ప్రాంతంలో శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయానికి చేరుకోగా ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటూ చంద్రబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతల సహకారంతో ఇటీవల గంగమ్మ ఆలయానికి సుమారు రూ.10 కోట్లతో కొనుగోలు చేసిన రెండు ఎకరాల భూమిని ఆలయ కమిటీ చైర్మన్ రవిచంద్రబాబుడ ముఖ్యమంత్రికి చూపించారు. ఆలయ అభివృద్ధికి



ఇదివరకే ప్రభుత్వం ఎనిమిది కోట్ల రూపాయలకుపైగా నిధులు కేటాయించింది. ఆలయ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను ముఖ్యమంత్రికి చైర్మన్ వివరించారు. గంగమ్మను దర్శించుకున్న చంద్రబాబు నాయుడు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరిన యాత్రికులకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. తిరుగు ప్రయాణంలో ముఖ్యమంత్రి దంపతులు తంజమ్మ కొట్టాలు వద్ద ఆగారు. కల్లు గీత కార్మికులు తాటిముంజలు తీస్తుండగా తన కాన్వాయ్‌ని నిలిపి వారి వద్దకు వెళ్లి ముంజలు రోడ్డుపైనే రుచి చూశారు. ముంజలు తింటూ కల్లు గీత కార్మికులతో కాసేపు ఆయన ముచ్చటించారు. వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శాంతిపురం మండలం తుంసి హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి దంపతులకు కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పి తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ పిఎస్ మునిరత్నం, మనోహర్, మాజీ ఎంఎల్‌సి గౌనివారి శ్రీనివాసులు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్, రెస్కో చైర్మన్ ప్రతాప్ తదితరులు వీడ్కోలు పలికారు.

శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ విశ్వరూప దర్శనానికి యాత్రికులు తండోపతండాలుగా తరలివచ్చారు. మంగళవారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో ప్రారంభమైన గంగమ్మ శిరస్సు ఊరేగింపు బుధవారం ఉదయం ఏడు గంటల వరకు కుప్పం పట్టణ పురవీధుల్లో ఊరేగింది. ఏడాదికి ఒక్కరోజు 13 నుంచి 14 గంటలు మాత్రమే అమ్మవారు విశ్వరూప దర్శనంలో యాత్రి కులకు దర్శనమిస్తారు. దీంతో, అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షలాది మంది తరలిరావడంతో ఆలయ ప్రాంగణం యాత్రికులతో కిక్కిరిసింది.

# టెక్నాలజీతో పాటు ప్రశాంతత ముఖ్యం

**మొదటిపేజీ తరువాయి**
ఆయన కేవలం ఓ ఆధ్యాత్మికతను బోధించే ఓ గురువు మాత్రమే కాదని, శాంతిసామరస్యాలను చాటిచెప్పే ప్రపంచ మానవుడని కొనియాడారు. ప్రాచీన భారతీయ విజ్ఞానానికి ఆధునిక ప్రపంచానికి వారధిగా శ్రీరవిశంకర్ గురూజీ వ్యవహరిస్తున్నారుని అన్నారు. హింసలేని సమాజం-ఒత్తిడి లేని మనుషులు అనే అంశాన్ని సాధించాలని దశాబ్దాలుగా బోధిస్తూ మానవాళికి గొప్పసేవ చేస్తున్నారని కితాబిచ్చారు.యుద్ధాలతో శాంతికి దూరమైన సమాజాన్ని, అనిశ్చితి నుంచి బయటపడేసేలా మానవత్వం అనే అత్యుత్తమ మార్గాన్ని ఆయన ఎంచుకున్నారని కొనియాడారు. యుద్ధక్షేత్రాల నుంచి ట్రాన్స్ ఫర్మేటివ్ పవర్, డైలాగ్, ఇన్నర్ స్ట్రెంత్ అనే విధానాలను అనుసరించారని పేర్కొన్నారు. గ్రామాల నుంచి అంతర్జాతీయ స్థాయి సంస్థల వరకూ, అనిశ్చితి నెలకొన్న కొలంబియా ప్రాంతాల వరకూ చర్చలు అనే శాంతి మార్గం ద్వారా మార్పులు తెచ్చారని గుర్తు చేశారు. సామాన్య ప్రజలతో పాటు అంతర్జాతీయ సంస్థల విశ్వాసాన్ని గెలుచుకున్న ఆధ్యాత్మికవేత్త శ్రీ రవిశంకర్ గురూజీ అన్నారు.45 ఏళ్లక్రితం హ్యాపీ హ్యూమన్ బీయింగ్, స్ట్రెస్ ఫ్రీ సొసైటీ బెటర్ వరల్డ్ అనే విజన్ తో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోట్లాది మందికి ప్రేరణగా నిలిచిందని ముఖ్యమంత్రి అన్నారు. సురక్షిత తాగునీరు, రివర్ రిజునవేషన్, మహిళా స్వయం సమృద్ధి, విలువలతో కూడిన విద్య లాంటి రంగాల్లో ప్రజలకు సేవలందిస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ ను ఆయన అభినందించారు.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి టెక్నాలజీలు రోజువారీ జీవితంలో చాలా ప్రభావాన్ని చూపిస్తున్నాయని వెల్లడించారు. భౌగోళిక రాజకీయ పరిస్థితులు ప్రపంచ దేశాలను ప్రభావితం చేస్తున్నాయని, సామాన్య ప్రజల జీవితాలు కూడా తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతోందని అన్నారు. గ్యాస్, ఇంధనం లాంటి వనరుల మార్కెట్ లభ్యత ప్రజలను ఒత్తిడికి గురి చేస్తోందని తెలిపారు. ఈ సమయంలో ఒత్తిడిని ఎదుర్కోని సమర్ధంగా జీవించాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలోనే ఆర్ట్ ఆఫ్ లివింగ్ లాంటి సంస్థలు మానవాళికి అత్యుత్తమ సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రధాని మోదీ లాంటి సమర్ధవంతమైన నేత దేశానికి నేతృత్వం వహిస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రగామిగా మారుతుందని జోస్యం చెప్పారు. వేల ఏళ్ల క్రితం వరకూ మానవాళిని నడిపించిన నేల ఇది. ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపించిన దేశం మనదని పేర్కొన్నారు. ఆధునిక జీవనంలో శాంతిని సాధించేలా శ్రీ రవిశంకర్ గురూజీ తన బోధనలతో ప్రభావితం చేశారని, సంస్కృతితో మిళితమైన ఆధునికత, విలువలతో కూడిన జీవనం లాంటి ఎన్నో అంశాల ద్వారా తన బోధనల్ని సాగిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో మేం కూడా ప్రజాప్రతినిధులు, అధికారులకు కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా తరగతులు నిర్వహించామని గుర్తు చేశారు.
కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి వెలసిన నేల నుంచి తాను వచ్చానని, ప్రపంచంలో ఉండే హిందువులంతా ఒక్కసారైన తిరుపతి శ్రీవారిని దర్శించుకోవాలని అనుకుంటారని అన్నారు. శ్రీశైలం, ఆహోబిలం, అన్నవరం, సింహాచలం లాంటి అధ్యాత్మిక క్షేత్రాలు నిండిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను రాష్ట్రంలో నిర్మిస్తున్నామని, పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం ఆర్ధిక ప్రగతి, టెక్నాలజీ మాత్రమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు మార్చటమేననేది తన భావన అన్నారు. ప్రతీ పౌరుడూ శాంతి సౌఖ్యాలు, ఆనందంగా జీవించాలన్నదే తన అభిప్రాయమని పేర్కొన్నారు. ఏపీ సమీకృత అభివృద్ధి సాధించాలన్నదే తన లక్ష్యం కూడా అన్నారు.ఏపీలోని ప్రతీ పౌరుడికీ అత్యుత్తమ జీవన ప్రమాణాలు కల్పించేలా సంకల్పం తీసుకున్నామని చంద్రబాబునాయుడు అన్నారు. అందుకే పీ4 లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అందుకే స్వర్ణాంధ్ర 2047 విజన్ కూడా అమలు చేశామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని తయారు చేయటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. సాంకేతికత సాయంతో ఏపీని గ్లోబల్ ఎకానమీలో ఓ కీలకమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అదే సమయంలో ఎలాంటి ఒత్తిడిలేని సమాజాన్ని కూడా తీసుకురావాలని పేర్కొన్నారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఇంత అభివృద్ధి సాధిస్తున్నప్పటికీ ప్రజల్లో శాంతి సౌఖ్యాలు రావాలంటే ఆధ్యాత్మికత అవసరమని పేర్కొన్నారు. దీనికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ లాంటి సంస్థలు ఏపీలో పనిచేయాలని కోరారు.

# బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి**
కాకినాడ డీఈవో పి.రమేష్ స్పందిస్తూ, జిల్లాలో 3,665 మంది డ్రాపౌట్స్ ఉన్నారని, ఎన్ రోల్ కానివారు 14,840 మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు అసలు ఎన్‌రోల్ కానివారిపై దృష్టిసారించామని చెప్పారు. పలు మండలాల్లో సూడెంట్స్ అటెండెన్స్ తక్కువగా ఉండటంపై తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల్లో ఈ ఏడాది 80.47శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 2,789 మంది ఉన్నారని తెలిపారు.
ప్రకాశం జిల్లాలో విద్యార్థుల డ్రాపౌట్స్ పై మంత్రి లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. వలస వెళ్లే వారిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పాఠశాలకు సెలవుల అనంతరం విద్యార్థులు ఏ ప్రాంతానికి వెళ్లినా వారి చదువు కొనసాగేలా ట్రాక్ చేయాలని ఆదేశించారు. సీజనల్ హాస్టల్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో స్టూడెంట్, టీచర్ అటెండెన్స్ తక్కువగా ఉందని, లీప్ యాప్ లో టీచర్ అటెండెన్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్టూడెంట్, టీచర్ రేషియోపైనా దృష్టిసారించాలన్నారు. ప్రకాశం జిల్లా డీఈవో సీవీ రేణుక స్పందిస్తూ.. ఈ ఏడాది జిల్లాలో పది శాతం ఎన్ రోల్ మెంట్ పెరిగిందని చెప్పారు. పాఠశాలలకు సెలవుల అనంతరం వ్యవసాయ పనుల్లో పడి విద్యార్థుల హాజరు నమోదు తక్కువగా ఉంటోందని వివరించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారని, పదో తరగతి టాపర్లను సన్మానించారని తెలిపారు. వచ్చే ఏడాది మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తామని చెప్పారు.చిత్తూరు జిల్లాలో బాల్య వివాహాల పట్ల మంత్రి నారా లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో జీఎఫ్ఎల్ఎన్ పై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టూడెంట్స్ ఫెర్ఫార్మెన్స్ కూడా తక్కువగా ఉందని, ఓవరాల్ ఫెర్ఫార్మెన్స్ లో కూడా చిత్తూరు వెనుకబడి ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. చిత్తూరు డీఈవో కే.రాజేంద్రప్రసాద్ స్పందిస్తూ.. చిత్తూరుకు తమిళనాడు, బెంగళూరు దగ్గరగా ఉండటంతో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. పలుచోట్ల బాల్యవివాహాలు కూడా జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. లీప్ యాప్ డౌన్ లోడ్స్ పై దృష్టికేంద్రీకరిస్తామని చెప్పారు.
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, ఆ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి లోకేశ్ చెప్పారు. హైస్కూల్స్ లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉండటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో విద్యార్థుల చేరిక తక్కువగా ఉందని, దీనిపైనా దృష్టిపెట్టాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలపై స్పందిస్తూ, అక్కడి విద్యార్థుల్లో కసి ఉందని, వారికి దిశానిర్దేశం చేస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. డీఈవో కే.రామకృష్ణారావు స్పందిస్తూ.. జిల్లాలో 3,242 మంది డ్రాపౌట్స్ ఉన్నారు. స్టూడెంట్స్ యావరేజ్ అటెండెన్స్ 79.30 శాతం ఉందని, టీచర్ల సరాసరి హాజరు 78.40 శాతంగా ఉందని వివరించారు.
ఏలూరు జిల్లాలో స్లిప్ టెస్ట్ అటెండెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. టీచర్ అటెండెన్స్ పైనా దృష్టిసారించాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎందుకు వెనుకబడి ఉన్నారని మంత్రి ఆరా తీశారు. కొన్ని మండలాల్లో ఉత్తీర్ణతా శాతంపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ స్పందిస్తూ.. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. టీ టైమ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల పనితీరు గురించి తల్లిదండ్రులకు వివరిస్తున్నట్లు చెప్పారు.పల్నాడు జిల్లాలో విద్యార్థుల హాజరుపై దృష్టికేంద్రీకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. టీచర్ అటెండెన్స్, లీప్ యాప్ డౌన్ లోడ్స్ పైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పల్నాడు జిల్లాలో స్కూల్ అకడమిక్ స్టార్ రేటింగ్ లో హైస్కూల్స్ ఎక్కువగా 3స్టార్ రేటింగ్ లో ఉండటం పట్ల మంత్రి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా కృషిచేయాలన్నారు. పల్నాడు డీఈవో పీవీజే రామారావు స్పందిస్తూ.. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, విద్యార్థుల డ్రాపౌట్స్ పై దృష్టిసారించినట్లు చెప్పారు.

**కర్నూలు జిల్లాపై ప్రత్యేక దృష్టిసారిస్తాం**
కర్నూలు జిల్లా ఫలితాల పట్ల మంత్రి లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాలో భయానక పరిస్థితులు చూశానని, కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతామని చెప్పారు. ఇందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం, డ్రాపౌట్స్ పై ఎక్కువ దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, టీచర్, స్టూడెంట్స్ అటెండెన్స్ లో జిల్లా వెనుకబడి ఉందని చెప్పారు.

# తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు...

**ఢిల్లీ మే 20 (రిపబ్లిక్ న్యూస్):**
తెలుగు రాష్ట్రాల్లో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోని పిడుగురాళ్లలో 47.6 డిగ్రీలు, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయినట్లు అధికారులు తెలిపారు.తెలంగాణలోని హన్మకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో కృష్ణా జిల్లాలోని కంకిపాడు, మార్కాపురంలోని నందనమారెళ్ల, 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.



# కుల గణన చేయొచ్చు

**మొదటిపేజీ తరువాయి**
ఇటువంటి పరిపాలనాపరమైన వ్యవహారాలలో న్యాయస్థానాల జోక్యం ఎంతమాత్రం ఉండబోదని స్పష్టం చేసింది. సమాజంలో వెనుకబడిన జనాభా వివరాలు, వారి సామాజిక స్థితిగతులు కచ్చితంగా తెలిసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలన్నా, వాటి సమర్థవంతమైన అమలుకైనా కులగణన అనేది ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇది నేటి పరిస్థితుల్లో తప్పనిసరి అని న్యాయమూర్తి పేర్కొన్నారు. అలాగే సంక్షేమ పథకాల అమలుకు ఎంతమంది వెనుకబడిన కులాల వారున్నారో తెలుసుకోవాలని వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ కీలక తీర్పుతో దేశవ్యాప్తంగా కులగణన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వాలకు ఉన్న చట్టపరమైన అడ్డంకులన్నీ తొలగిపోయినట్లయింది.

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

**మొదటిపేజీ తరువాయి**
ఐజీ లు. సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిం మాట్లాడుతూ...
డిపోర్టుమెంట్ లో ఎస్ ఐ నుంచి నాన్ క్యాడర్ ఐపీఎస్ వరకు ప్రమోషన్ తరవాత 2 ఏళ్ల పాటు ఇతర విభాగాల్లో పని చేయాలన్నారు. దీనిపైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణ పైన అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అన్నారు. ఫోరెన్సిక్ సెంటర్స్,డేటా సెంటర్లని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.
పోలీస్ ట్రైనింగ్ లోనే సైబర్ క్రైమ్ విభాగం లో పని చేయడం కోసం సెలక్షన్ జరగాలని సూచించారు. అన్ని విభాగాలు,ఉన్నతాధికారుల మధ్య సమన్వయం బాగా పెరగాలన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ లో సైబర్ క్రైమ్ పైన పోలీస్ విభాగం కోసం ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజిలెన్స్ విభాగంలో సాంకేతికతను పెంచాలి.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారి పైన విజిలెన్స్ దృష్టి పెట్టాలి.. డేటా అనాలిస్ ఆధారంగా ఆర్గనైజ్ క్రైమ్ పైన విజిలెన్స్ విభాగం దృష్టి సారించాలి.. విజిలెన్స్ కు మరిన్ని అధికారాలు ఇచ్చే అంశం పైన అధ్యయనం చేయాలని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా అగ్ని ప్రమాదాలు జరగకుండా ్గ÷ర్ డిపా÷-టం÷-మెంట్ చర్యలు తీసుకోవాలి.. మునిసిపల్ డిపార్ట్‌మెంట్ ,హైడ్రాతో సమన్వయం చేసుకొని ్గ÷ర్ డిపోర్టుమెంట్ పైన జూన్ 15 లోగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. నాల ల మెయింటెన్స్ లో మెట్రో వాటర్ వర్క్స్ విభాగం తో సమన్వయం చేసుకోవాలి. మ్యాన్ హోల్స్ నిర్వహణ పైన పోలీస్, ట్రాఫిక్ పోలీస్,హైడ్రా,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి నగరంలో అడ్డగోలుగా ఫెక్సీ లు కడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.పోలీస్ కమిషనర్ లు,జిహెచ్ ఎం సీ అధికారులు ఫెక్సీ లపైన కఠినంగా ఉండాలి.. నైట్ పెట్రోలింగ్ ను పెంచాలని అన్నారు.

## పర్యాటక రంగానికి ప్రోత్సాహం

**మొదటిపేజీ తరువాయి**
ప్రధాని కోరారని పేర్కొన్నారు. బుధవారం ఏపీ సచివాలయంలో మంత్రి కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. టూరిజం విషయంలో బయటదేశాలకు వేళ్లేవారు ఎక్కువని.. మన దేశానికి వచ్చేవారు తక్కువని చెప్పుకొచ్చారు. దీని వల్ల విదేశీ మారక ద్రవ్యం ఖర్చయిపోతుందని అన్నారు. దీంతో హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే క్యాంపెయిన్‌ను చేయాలని తాము నిర్ణయించామని తెలిపారు. ఏడాది పాటు ఈ నినాదంతో పనిచేయాలని నిర్ణయించామని.. ఈ విషయంపై టూరిజం స్టేక్ హోల్డర్స్ అందరితో మాట్లాడామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మనకు డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం తిరుపతి వంటి పర్యాటక ప్రాంతాలపై చాలామంది ఆసక్తి కనపరుస్తారని వెల్లడించారు. గ్రాండ్ క్యానియన్, అరకు లాంటివి ఉన్నా మన వద్ద అనుకున్నంతగా పర్యాటకులను ఆకర్షించలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. మహరాష్ట్ర తర్వాత ఏపీలోని వారే బయట దేశాల్లో ఉన్నారని.. అలాంటి వారిని ఇక్కడకు రావాలని కోరామని అన్నారు. స్టేక్ హోల్డర్స్ అందరూ తమకు కో ఆపరేట్ చేస్తామన్నారని తెలిపారు. టూర్ ఆపరేటర్‌లు సర్క్యూట్‌లు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని అన్నారు. బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయడంతో ఏపీ, కేంద్రం, సీఎస్ఆర్ సహకారం తీసుకోవాలని నిర్ణయించామని మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. త్రీ డేస్ ఇన్ తిరుపతి వంటి కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. ఈ క్యాంపెయిన్‌కు ఇన్‌ఫ్లుయెన్సర్‌ల సర్వీసులు వినియోగించుకుంటామని అన్నారు. ఏపీకి ఎయిర్ కనెక్టివిటీ చాలా ఉందని చెప్పుకొచ్చారు. ఏపీకి అన్నిరకాల కనెక్టివిటీలు ఉన్నాయని ప్రస్తావించారు. భద్రతా ప్రమాణాలను టూరిజంలో పెంచడానికి టాప్ ప్రయార్టీ ఇచ్చామని తెలిపారు. సర్వీసెస్ ఫెసిలిటీస్ ఇచ్చే వారి విషయంలో ఆధునికీకరిస్తున్నామని అన్నారు. రెండేళ్లతో పోలిస్తే పరిస్థితులు చాలావరకూ మెరుగయ్యాయని తెలిపారు. అన్ని స్టేక్ హోల్డర్‌లతో కలిసి స్పెషల్ ప్యాకెజీలు ఎంతో ఉపయోగ పడతాయని వివరించారు. పర్యటకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. గత రెండేళ్లలో దేశవ్యాప్తంగా టూరిజం 17.75 శాతం వృద్ధి చెందిందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

## బయోమెట్రిక్ అక్కర్లేదు..

**మొదటిపేజీ తరువాయి**
ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ అయిన అనంతరం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. గుజరాత్‌లోని నాలుగు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలవుతున్న ఈ విధానాన్ని, త్వరలోనే రాష్ట్రంలోని విజయవాడ, విశాఖపట్నంలలో కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.
ఈ సీబీడీసీ విధానం ప్రకారం.. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ వ్యాలెట్ ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ డబ్బును డిజిటల్ రూపాయి రూపంలో నేరుగా లబ్ధిదారుల వ్యాలెట్‌కు జమ చేస్తుంది. లబ్ధిదారులు ఆ డిజిటల్ డబ్బుతో రేషన్ దుకాణాల్లో తమకు కావాల్సిన సరుకులు కొనుగోలు చేయవచ్చు. ఈ విధానంలో బయోమెట్రిక్ అవసరం కూడా ఉండదు. దీనివల్ల ప్రభుత్వ సబ్సిడీ ఎంత వస్తుందో లబ్ధిదారులకు, తమ మార్జిన్ ఎంత వస్తుందో డీలర్లకు స్పష్టత ఉంటుందని మంత్రి వివరించారు.రేషన్ పంపిణీతో పాటు మరికొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కింద ఇకపై సన్న బియ్యానికి బదులుగా నాణ్యమైన స్టీమ్డ్ రైస్ సరఫరా చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి ఆమోదం తెలిపారన్నారు. అలాగే, రాష్ట్రం నుంచి 2 లక్షల టన్నుల ఉప్పుడు బియ్యం కొనుగోలు చేసేందుకు కేంద్రం అంగీకరించిందని వెల్లడించారు.
ఇవేకాకుండా, వినియోగదారులకు తక్కువ ధరలకే నిత్యావసరాలు అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి మినీమార్టులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఏపీకి గర్వకారణమైన అరకు కాఫీని దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మిలటరీ క్యాంటీన్లలో విక్రయించేందుకు ఎన్‌సీసీఎఫ్ (నేషనల్ సెంట్రల్ కోఆపరేటివ్ ఫెడరేషన్) అంగీకరించిందని మనోహర్ హర్షం వ్యక్తం చేశారు.

## 'మోదీ దేశద్రోహి'..

### ప్రధానిపై రాహుల్ వివాదాస్పద వ్యాఖ్యలు

**ఢిల్లీ మే 20 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రధాని నరేంద్ర మోదీపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మోదీ 'దేశద్రోహి' అని విమర్శించారు. దేశాన్ని అమ్మేశారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సొంత నియోజకవర్గమైన రాయ్‌బరేలీలో ఓ బహిరంగ సభలో పాల్గొన్న ఆయన బుధవారం ఈ వ్యాఖ్యలు చేశారు."ఎండను సైతం లెక్కచేయకుండా వచ్చిన మీకు ధన్యవాదాలు. ఇంటికి వెళ్లాక మీ దగ్గరకు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు వచ్చి మోదీ, అమిత్ షా గురించి మాట్లాడితే దీటుగా సమాధానం ఇవ్వండి. మీ ప్రధాని, హోంమంత్రి, మీ సంస్థ దేశద్రోహులని వారికి చెప్పండి. వాళ్లు దేశాన్ని అమ్మేయడానికి పనిచేస్తున్నారని తెలియజేయండి. మన వ్యవస్థలపై దాడి చేస్తున్నారని, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారని, అంబేద్కర్, వీర్ పాసి, మహాత్మా గాంధీని విమర్శిస్తున్నారని చెప్పండి" అంటూ రాహుల్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.త్వరలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరుగుతాయని రాహుల్ అంచనా వేశారు. ఇప్పటికే పెరిగిన ధరలతో సామాన్యులు అల్లాడిపోతున్నారని చెప్పారు. మోదీ ప్రభుత్వ వైఫల్యం వల్ల త్వరలో ఆర్థిక తుపాను రాబోతోందని పునరుద్ఘాటించారు. దీనికి మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్సే కారణమన్నారు. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఆయన వ్యాఖ్యలు చాలా అభ్యంతరకరంగా ఉన్నాయని ఆక్షేపించింది. దేశ ప్రజలను రాహుల్ అవమానిస్తున్నారంటూ మండిపడింది.

# మిడ్ పెన్నార్ వేలాది మంది రైతులకు ఎంతో ఉపయోగకరం

## రూ.5.20 కోట్లతో డ్యాం ఆధునీకరణ- భూమిపూజ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

## పాడైన స్లూయిస్ గేట్ల స్థానంలో కొత్త గేట్లు ఏర్పాటు





**అనంతపురం / శింగనమల మే 20,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం పెనకచర్ల వద్ద ఉన్న మిడ్ పెన్నార్ డ్యాం ఆధునికరణ పనులకు బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి భూమిపూజ చేశారు. రూ.5.20 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ పనులు ప్రాజెక్టు భద్రత, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రైతులకు సాగునీటి సరఫరాను మెరుగుపరచనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

**పాత గేట్ల కారణంగా ప్రతి ఏడాది భారీగా నీటి వృథా**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిడ్ పెన్నార్ ప్రాజెక్టు అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి రూ.5.20 కోట్ల నిధులు మంజూరు చేయడం ఆనందదాయకమన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల అనంతరం పనుల అమలును వేగవంతం చేసి, టెండర్ ప్రక్రియ పూర్తి చేసి హార్డ్‌వేర్ టూల్స్ అండ్ మిషనరీ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు పనులు అప్పగించినట్లు చెప్పారు. గురువారం నుంచి పనులు అధికారికంగా ప్రారంభ మవుతాయని వెల్లడించారు.ప్రాజెక్టులో అత్యవసరంగా ఎంపీ సౌత్ కెనాల్ స్లూయిస్ గేట్ల మార్పిడి చేపడుతున్నట్లు తెలిపారు. గత 20 ఏళ్లుగా తీవ్ర సమస్యగా మారిన మూడు పాడైన స్లూయిస్ గేట్ల స్థానంలో కొత్త గేట్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జూలై 15 నాటికి ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. పాత గేట్ల కారణంగా ప్రతి ఏడాది భారీగా నీటి వృథా జరుగుతోందని, కొత్త గేట్ల ఏర్పాటు ద్వారా సుమారు 1 టీఎంసీ నీటి వృథాను నివారించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీంతో ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపడుతుందన్నారు.అదనంగా రబ్బర్ సీల్స్ మార్పిడి, కొత్త వాక్‌వే బ్రిడ్జి నిర్మాణం, రేడియల్ క్రస్ట్ గేట్లకు సాండ్ బ్లాస్టింగ్, పెయింటింగ్ వంటి పనులు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనుల ద్వారా ప్రాజెక్టు భద్రత బలోపేతం కావడంతో పాటు భవిష్యత్తులో పర్యాటక అభివృద్ధికి కూడా అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

# అలంకార ప్రాయంగా చలి వేంద్రాలు?

**బండి ఆత్మకూరు బస్టాండ్ లో చలి వేంద్రం ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ అధికారులు**

**కానీ కుండల్లో నీళ్లు నింపక పోవడంతో నీళ్లు లేని కుండలే దర్శనం**

**చెత్తా చెదారంతో చలివేంద్రం అపరిశుభ్రం**

**దాహంతో వెళ్లి దప్పిక తీరకుండానే వెనక్కి వస్తున్న జనం**

**ఇలాంటి చలి వేంద్రం ఎందుకు ఏర్పాటు చేయాలని ప్రజలు మండిపాటు**




బండి ఆత్మకూరులో నీళ్లు లేని అపరిశుభ్రంగా ఉన్న చలివేంద్రం

**బండి ఆత్మకూరు, మే 20, (రిపబ్లిక్ న్యూస్):-** ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి ప్రభుత్వం ప్రదాన కూడల్లు,బస్టాండులలో చలి వేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు త్రాగు నీటి వసతి కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి ఎండలో తిరిగి వచ్చిన ప్రజలు దాహార్తి తీర్చుకునేందుకు మట్టి కుండలు ఏర్పాటు చేసి నీటితో నింపి పెట్టాలని సూచించారు. ఈ క్రమంలో బండి ఆత్మకూరు గ్రామ పంచాయతీ అధికారులు స్థానిక బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. అయితే అక్కడ ఏర్పాటు చేసిన చలివేంద్రం మాత్రం అలంకారప్రాయంగా మారింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చలివేంద్రం అయితే ఏర్పాటు చేశారు.. కానీ కుండల్లో మాత్రం నీటిని నింపడం లేదు. దీంతో దాహంతో చలివేంద్రం వద్దకు వెళ్లిన ప్రజలు దప్పిక తీరకుండానే వెనుతిరగాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది. వివిధ పనుల నిమిత్తం బండి ఆత్మకూరుకు వచ్చిన ప్రజలు అసలే విపరీతమైన వేసవి తాపంతో అల్లాడుతూ దప్పిక తీర్చుకోవడానికి చలివేంద్రం వద్దకు వెళుతున్నారు. అయితే అక్కడ ఖాళీ కుండలు మాత్రమే దర్శనం ఇవ్వడంతో చేసేది ఏమీ లేక ఆచుట్టుపక్కల అంగళ్ళలో వాటర్ ప్యాకెట్లు కొనుగోలు చేసి దాహార్తి తీర్చుకుంటున్నారు. నీళ్లలేని చలివేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేయాలని ప్రజలు మండిపడుతున్నారు. ఇది ఇలా ఉండగా చలివేంద్రంలో నాలుగు కుండలు ఏర్పాటు చేసి పైన తడికలు అమర్చారు. అంతవరకు బాగానే ఉన్నా ప్రస్తుతం అక్కడ చూస్తే చిరిగిపోయిన పాత చెప్పులు, చెత్తా,చెదారంతో అపరిశుభ్రంగా మారింది. ఈ చలివేంద్రంలో ఒకవేళ గ్రామపంచాయతీ అధికారులు నీటిని నింపిన ఆనీరు తాగితే ప్రజలు రోగాల బారిన పడటం కాయంగా కనిపిస్తోంది. దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ ఆదేశాల అమలులో అధికారులు ఏమాత్రం ఆచరిస్తున్నారో అవగతం అవుతుంది. అయితే మండలంలోని మరి కొన్ని గ్రామా పంచాయతీల్లో అసలు చలివేంద్రాలు ఏర్పాటు కూడ చేయలేదు.ఇప్పటికైనా మండల అధికారులు ప్రజల దాహార్తి తీర్చడం కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో నీటిని నింపి ప్రజల దప్పిక తీర్చే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అగ్ని ప్రమాదంలో బూడిదైన చీనీ, మామిడి తోటలు

## నష్టపోయిన రైతులకు అండగా కేశవరెడ్డి -ఇద్దరు రైతులకు రూ.20 వేల ఆర్థిక సాయం





**అనంతపురం / గార్లదిన్నెక్రైమ్, మే 20,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలం మార్తాడు గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో చీనీ, మామిడి చెట్లు, పైప్‌లైన్లు పూర్తిగా దగ్ధమవడంతో రైతులు భారీగా నష్టపోయారు.

కంటికి రెప్పలా కాపాడుకున్న పండ్ల తోటలు బూడిద కావడంతో బాధిత రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి గ్రామానికి చేరుకుని నష్టపోయిన రైతులను పరామర్శించారు. బాధిత రైతులు మిద్దె తాతయ్యకు రూ.10 వేలు, మిద్దె నాగరాజుకు రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు.

**నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం**

ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ అగ్నిప్రమాదంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఆవుల కిష్టయ్యతో పాటు నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లౌసియాన రీసర్చ్ యూనివార్సిటీ లిడా.బి.ఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు తీసుకున్న పెద్ద పట్ల మంజుల




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 20( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** డా. బి.ఆర్. అంబేద్కర్ జాతీయ స్థాయి అవార్డు-2026 సంవత్సరానికి గాను ఢిల్లీ లో జరిగిన కార్యక్రమంలో పెద్దపట్ల మంజుల జాతీయ అవార్డు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అవార్డు ను అందుకుంది ఈ మేరకు ఆదివారం ఆమె కు జాతీయ కమిటీ సభ్యులు , వైష్ణవి జన కళ్యాణ్ ఫౌండషన్ లౌసియాన రీసర్చ్ యూనివార్సిటీ వారు ప్రశంశ పత్రం మరియు మెమోంటో ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరల క్రితం స్థాపించిన లౌసియాన రీసర్చ్ యూనివార్సిటీ లివైష్ణవి జన కళ్యాణ్ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ సామాజిక కార్యకర్తలకు ఉద్యమకారులకు, రచయితలకు, కవులకు ఈ అవార్డును అందజేస్తున్నామని చెప్పారు. ఇ నెల 17 వ తేది న ఢిల్లీలో జరిగిన ఫెడరేషన్ మహాసభలో డా. బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డును పెద్దపట్ల మంజుల అందుకున్నారు సామాజికంగా, రాజకీయంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలను మంజుల చైతన్యవంతం చేస్తున్నారని, ముఖ్యంగా బహుజన రాజ్యాధికార ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కరోనా సమయంలో చాలామంది కి నిత్యావసర వస్తువులతో పాటు మాస్కులను పంపిని చేసి తనకున్న మానవత్వన్ని చాటుకున్నారు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమలను ఇంకా రెట్టింపు చేయాలన్నారు అనంతరం మంజుల మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డుకు ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని, ఇందుకు సహకరించిన సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు బంటు రామకృష్ణ,కాశపాగ ఇమ్మయ్య గార్లకు ధన్యవాదలు తెలియచేశారు.నా పరిసర ప్రాంతాల ప్రజలకు సేవ చేయాలనే బాధ్యత మరింత పెరిగిందని ఆమె అన్నారు

# చిప్పగిరి లో స్వచ్ఛ పథం







**చిప్పగిరి, మే, 20,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి నందు భోగేశ్వర స్వామి దేవాలయం దగ్గర స్వచ్ఛ పథం కార్యక్రమం బుధవారం ఎంపీడీవో అల్లా బకాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఎంపీడీవో మాట్లాడుతూ పల్లెలు రహదారులు వీధులను చెత్త రహితంగా మార్చడం మరియు పారిశుద్ధ్య నిర్వహణకు మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని, ప్రతి బుధవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెత్త సేకరణ కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామని తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని ప్రజలు ప్లాస్టిక్ పాత పేపర్లు ఇతర పొడి చెత్తను సేకరించి వాటికి సమానమైన విలువ కలిగిన సభ్యులు పప్పు దినుసులు వంటి నిత్యవసర వస్తువులను ఉచితంగా అందజేస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ హరిబాబు, పరిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవానికి హాజరైన మాజీ మంత్రి బుగ్గన







**బేతంచెర్ల ప్రతినిధి, మే20 (రిపబ్లిక్ న్యూస్)** బేతంచెర్ల పట్టణానికి చెందిన వైసిపి యువ నాయకులు సూర్య బళ్లాని & సింధు దంపతుల కుమార్తె నామకరణ మహోత్సవానికి హాజరైన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రిబుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. మాజీ మంత్రి బుగ్గన తోపాటు రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, కొత్తపల్లి ఎంపీటీసీ మునీశ్వర రెడ్డి, మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్,జిల్లా ప్రధాన కార్యదర్శి పుసులూరు మురళీకృష్ణ, బుగానపల్లె మధు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బేతంచెర్ల మండలంలో పేడ రంగు చాలా ప్రమాదకరంగా మారింది -బ్యాన్ చేయాలి

**క్షణికావేశంలో పేడ రంగు తాగి మృతి చెందుతున్న మహిళలు**

**ఆర్ఎస్ రంగాపురం ఎస్సీ కాలానికి చెందిన ఇద్దరు పిల్లల తల్లి పేడ రంగు తాగి అక్కడికక్కడే మృతి**

**ఇంకా దాని ద్వారా ఎంతమంది చస్తారెమో అని భయాందోళన చెందుతున్న మండల ప్రజలు**




**బేతంచెర్ల ప్రతినిధి, మే20 (రిపబ్లిక్ న్యూస్)**బేతంచెర్ల మండలం లో విషంతో కూడిన పేడ రంగు ను తక్షణమే బ్యాన్ చేయాలని మండల ప్రజలు మంగళవారం విలేకరులకు తెలిపారు.వారు మాట్లాడుతూ.బేతంచర్ల మండలంలో ఏ చిన్న ఫంక్షన్ జరిగిన మహిళలు కెమికల్ తో కూడిన పేడ రంగు తో ఇళ్ల ముందర కల్లాపు చల్లుతున్నారు. దానిని అలా వాడకుండా, ఇళ్లలో ఏ సమస్యలు , గొడవలు ఏ ఇతర సమస్యలు వచ్చిన పేడ రంగు తాగి మహిళలు తమ నిండు జీవితాన్ని బలి చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం ఎస్సీ కాలనీకి చెందిన ఇద్దరు పిల్లల తల్లి క్షణికావేశంతో పేడ రంగు తాగి అక్కడికక్కడే మృతి చెందింది. కిరాణం అంగట్లో చీప్ గా దొరికే పే డరంగు తో తమ నిండు నూరేళ్ల జీవితాలను కొంతమంది మహిళలు తమ విలువైన ప్రాణాలను తీసుకున్నారు. ఏది ఏమైనా అంగళ్లలో చీప్ గా దొరికే విషయంతో కూడిన పేడ రంగును తక్షణమే నిషేధించాలని మండల ప్రజల విజ్ఞప్తి

# రాయితీపై వ్యవసాయ పనిముట్ల కొరకు రైతులు దరఖాస్తు చేసుకోండి

## ఏ ఓ విజయ కుమార్ రెడ్డి

**బేతంచెర్ల ప్రతినిధి,మే 20(రిపబ్లిక్ న్యూస్)**



బేతంచెర్ల మండలం వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు.మే నెల 5 వ తేదీ నుండి 26 వ తేదీ వరకు రైతులు seed .ap .gov .in /FM అను website నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ట్రాక్టర్లు ,మినీ ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, బేలర్లు, టైవాన్ స్ప్రేయర్లు, ట్రాక్టర్ దుక్కు, దమ్ము సెట్లు, రోటవేటర్లు, పవర్ వీడర్లు ,పవర్ టిల్లేర్లు, తదితర వ్యవసాయ పనిముట్లు రాయితీతో రైతులకు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. చిన్న, సన్న కారు రైతులు,మహిళా రైతులు, SC ,ST రైతులకు 50 శాతం సబ్సిడీతో మరియు ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీతో SMAM పథకం కింద వ్యవసాయ యాంత్రీకరణ అందించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ భూమి కలిగి లేదా ROR భూమి కలిగిన రైతులు మాత్రమే అర్హులు. 2024-25 సంవత్సరానికి సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలను పొందిన రైతు కుటుంబాలు అనర్హులు, దరఖాస్తు చేసుకున్న రైతులకు లాటరి పద్దతి ద్వారా జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఎంపిక చేస్తారు.ఆసక్తి గల రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసులోవాలని ఏవో కోరారు.మరింత సమాచారం కొరకు స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించవలసిందిగా మండల్ వ్యవసాయ అధికారి తెలిపారు.

# ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

**రక్తదాన శిబిరం ఏర్పాటు రోగులకు బెడ్లు పండ్లు పంపిణీ**

**నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ**



**బేతంచెర్ల ప్రతినిధి ,మే 20 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రముఖ పారిశ్రామిక కేంద్రం అయిన బేతంచర్ల పట్టణంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని టిడిపి మండల కన్వీనర్ ఎల్ల నాగ య్య, ఎస్సై రమేష్ బాబు ప్రారంభించారు. సినీ ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ 43 వ జన్మదినాన్ని పురస్కరించుకొని, పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు బెడ్లు, పండ్లు పంపిణీ చేసి ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతేకాకుండా నిరాశ్రయులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు హుస్సేన్, ఫ్యాన్స్ నాగేంద్ర, నాగరాజు, రమేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం చేసిన మున్సిపల్ చైర్మన్



**బేతంచెర్ల ప్రతినిధి, మే 20(రిపబ్లిక్ న్యూస్)**

బేతంచెర్ల పట్టణంలోని ఆసర్ పేట కాలనీకి చెందిన షేక్ శకున్ బీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతోంది విషయం తెలుసుకుని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి శకున్ బికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. శకున్ బి ఇంటి దగ్గరికి వెళ్లి వైసీపీ నాయకులు సలీం, రియాజ్, వలి భాష ఆమెకు అందజేశారు

# కోసిగి పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకస్మిక తనిఖీ

**నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసులపై సమీక్ష**






**కర్నూల క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 20)**కోసిగి పోలీస్ స్టేషన్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, నిందితుల అరెస్టులు, కేసుల దర్యాప్తు పురోగతిపై కేసు ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా పాత గ్రేవ్ కేసులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.నేరాల నియంత్రణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత పెంచాలని, సమర్థవంతమైన నేర నిరోధక చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణ సమస్య పరిష్కారం కల్పించాలని ఆదేశించారు.అలాగే సైబర్ నేరాలు, మహిళా రక్షణ చట్టాలు, నూతన చట్టాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఈ తనిఖీల్లో కోసిగి సీఐ మంజునాథ్, ఎస్సై రమేష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ జి యమ్ ఇంజనీరింగ్ కళాశాలలో "మహిళల సంరక్షణ మా బాధ్యత" అవగాహన సదస్సు.

**ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐ పి ఎస్**

**పాణ్యం,ప్రతినిధి, మే,20(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

ఆపద సమయంలో '112', సైబర్ నేరాలకు '1930' నెంబర్లను సంప్రదించాలి

నేటి సమాజంలో మహిళల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతుందని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐ పి ఎస్ పేర్కొన్నారు.

మండలంలోని ఆర్జీయమ్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మహిళా సంరక్షణ మా బాధ్యత" అనే అంశంపై నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ ఎం. జావళి ఆల్ఫోన్స్ ఐ పి ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐ పి ఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐ పి ఎస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ లక్ష్యాన్ని ముందే నిర్దేశించుకోవాలని, జీవితంలో ఏదైనా సాధించాలంటే ఈ వయసులోనే బలమైన సంకల్పం ఉండాలి. అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదు. కష్టపడి విజయం సాధించినప్పుడే ఆ విజయానికి విలువ ఉంటుంది" అని స్ఫూర్తి నింపారు.

విద్యార్థినులు మరియు మహిళలు జనసంచారం లేని ప్రాంతాలకు ఒంటరిగా వెళ్ళకపోవడం మంచిది కాదని సూచించారు. ఆపద సమయంలో మీకు తోడుగా ఉండేందుకు మీ సెల్ ఫోన్ లలో శక్తి యాప్ ను అందరూ డౌన్లోడ్ చేసుకొని నిక్షిప్తం చేసుకోవాలని,ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీస్ సహాయం కోసం 112 నెంబర్‌కు గాని కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చునన్నారు





సదస్సులో భాగంగా చేసిన ఒక 'టెస్టింగ్ కాల్' ద్వారా కేవలం 15 నిమిషాల్లోనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తమ స్పందన వేగాన్ని నిరూపించారని ఎస్పీ తెలిపారు.

తల్లిదండ్రులు మీపై ఉంచుకున్న ఆశయాలను వమ్ము చేయకుండా, ఉన్నత చదువులు చదివి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ ఎం. జావళి ఐ పి ఎస్ మాట్లాడుతూ ఆర్థిక స్వావలంబనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని మహిళలు దేనిలోనూ తక్కువ కాదని, ఉన్నత ఆశయాలతో చదివి తమ కాళ్ళపై తాము నిలబడాలన్నారు.

ఎప్పుడైతే మహిళలు ఆర్థికంగా స్థిరపడతారో, అప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'శక్తి యాప్', 'శక్తి టీమ్స్' పనితీరును వివరిస్తూ, వీటిని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఫోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యత గురించి క్షుణ్ణంగా వివరించారు.

మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు మాట్లాడుతూ. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరగాళ్లు సరికొత్త ఎత్తుగడలతో మోసాలకు పాల్పడుతున్నారని, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. సొంత జాగ్రత్తలే బ్యాంక్ ఖాతాలను, వ్యక్తిగత సమాచారాన్ని కాపాడుతాయని, విద్యార్థినులకు వివిధ సైబర్ స్కామ్‌లపై అవగాహన కల్పించారు.

పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా స్థానిక పాణ్యం పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. 112 కాల్ ద్వారా ఫిర్యాదు చేసి తక్షణ రక్షణ పొందవచ్చని, సైబర్ హెల్ప్ లైన్ నెంబర్లను కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

ఈ అవగాహన కార్యక్రమంలో పాణ్యం సబ్ ఇన్స్పెక్టర్ నరేంద్ర కుమార్ రెడ్డి గారు ఆర్జీయం కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు ఎరువులు విక్రయించాలి

**చౌడేపల్లి ప్రతినిధి మే 20 రిపబ్లిక్ న్యూస్**



ఎరువుల దుకాణదారులు నాణ్యమైన విత్తనాలు ఎరువులను విక్రయించాలని వ్యవసాయ శాఖ పుంగనూరు శివకుమార్ అన్నారు బుధవారం స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం నందు మండలంలోని ఎరువుల దుకాణాల డీలర్లతో సమావేశం నిర్వహించారు

ఎరువులు విత్తనములు పురుగు మందులు గరిష్ట అమ్మకపు ధర కంటే ఎక్కువగా అమ్మ రాదన్నారు రైతు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రైతు సంతకంతో కూడిన బిల్లు ఇవ్వాలన్నారు. స్టాక్ బోర్డును ప్రతిరోజు అప్డేట్ చేస్తూ ఉండాలన్నారు. ఎరువులను రైతు ఆధార్ నంబర్ తో బయోమెట్రిక్ తీసుకొని మాత్రమే అమ్మకం చేయాలన్నారు రైతు కొనుగోలు చేసిన వాటితో పాటు ఇతర ప్రొడక్ట్స్ లింక్ చేసి అమ్మ రాదన్నారు మంచి నాణ్యమైన కంపెనీల ఎరువులు విత్తనాలు పురుగుమందులు మాత్రమే అమ్మాలన్నారు సూచనలు అతిక్రమించిన డీలర్ల లైసెన్సులు సస్పెండ్ లేక రద్దు చేయబడునని హెచ్చరించారు మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ మండలంలోని ఎరువుల దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం

**ఏపీసీసీ వై.ఎస్.షర్మిల నాయకులకు పిలుపు**

**కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తా : రాష్ట్రస్థాయి సమావేశంలో యం.యం.డి.ఇమామ్**

**పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులకు దిశా నిర్దేశం చేసిన పార్టీ అధిష్టానం -రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయకేతనం దిశగా ముందుకు సాగాలి**







**విజయవాడ ప్రతినిధి, మే 20,(రిపబ్లిక్ న్యూస్):**

రానున్న మున్సిపల్, పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఏపీసీసీ వై.ఎస్.షర్మిల నాయకులకు పిలుపు నిచ్చారు. బుధవారం విజయవాడలో ఏ - కన్వెన్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా, నగర అధ్యక్షులతో ఏపీసీసీ చీఫ్ వైయస్ షర్మిలా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఒక వైపు కాంగ్రెస్ పార్టీలో చేరికలు, మరొక వైపు పార్టీ సంస్థాగత బలోపేతం చేసే దిశగా డిసిసి అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. రానున్న పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నాయకులకు తెలియజేశారు. బూత్ స్థాయి నుండి పార్టీ నీ బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అదేవిధంగా వివిధ జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. రానున్న రోజుల్లో మరింత కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పార్టీలో చేరికలు చేపట్టాలని నాయకులకు ఏపీసీసీ వై.ఎస్.షర్మిల సూచించారు.

**పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేద్దాం**

ఈ కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా కు అనంతపురం కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు యం.యం.డి.ఇమామ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం డిసిసి జిల్లా, నగర అధ్యక్షులతో రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అనంతపురం జిల్లా, నగరం నుండి ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా, నగరంలో ఉన్న పలు రాజకీయ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి తనతో తెలియజేసిన వారి వివరాలను పలు అభిప్రాయాలను, జిల్లాలో జరుగుతున్న పొలిటికల్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో చర్చిస్తున్న పలు అంశాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి ఆయన తీసుకెళ్లారు. అదేవిధంగా బూత్ స్థాయిలో ప్రతి ఒక బూత్ లో బి.ఎల్.ఏ.లను ఏర్పాటు, కార్యక్రమాలలో ఏదైనా సమస్యలు ఎదురైనపుడు పార్టీ నుండి న్యాయ సహకారం, అందించాలని రానున్న ఎస్.ఐ.ఆర్. ను అడ్డుకునే దిశగా నాయకుల శిక్షణ తరగతులను ఏర్పాటు చేయాలని



కోరారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి సభ్యులు యన్ రఘువీరా రెడ్డి, గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రి జెడిశీలం, పల్లంరాజు, ఏఐసిసి కార్యదర్శులు గణేష్ యాదవ్, పాలక్ వర్మ, తుహినా, రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి, వివిధ విభాగాల రాష్ట్ర చైర్మన్లు, అన్ని జిల్లాల డిసిసి, నగర అధ్యక్షులు నాయకులు తదితరులు హాజరయ్యారు

# ఐసీసీఎస్‌డబ్ల్యూఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా సోమాజ దేవతనేని నియామకం

**చౌడేపల్లి ప్రతినిధి మే 20 రిపబ్లిక్ న్యూస్**



ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఫర్ ఎస్సీ ఎస్టీ మరియు ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం నుంజార్లపల్లికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త సోమజ దేవతనేని నియమితులయ్యారు. ఈ మేరకు ఐసీసీఎస్‌డబ్ల్యూఈ జాతీయ సంయుక్త కార్యదర్శి (అడ్మిన్) సీమా కిరణ్ ఢిల్లీలోని ప్రధాన కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులను జారీ చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా పారిశ్రామికవేత్తల అభివృద్ధి, వారి సాధికారత, మరియు వ్యాపార రంగంలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించేందుకు ఆమె ఈ పదవిలో కృషి చేయాల్సి ఉంటుంది. ఈ నియామక ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.తన నియామకం పట్ల సోమజ దేవతనేని హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహిళా పారిశ్రామికవేత్తల బలోపేతానికి, వారి ఎదుగుదలకు తన శాయశక్తులా కృషి చేస్తానని, ఈ అవకాశం కల్పించిన ఐసీసీఎస్‌డబ్ల్యూఈ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఆమె నియామకం పట్ల స్థానిక నాయకులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# కర్నూలు జిల్లాలో పోలీసుల రక్షణలో రైతులపై మెగా కంపెనీ దౌర్జన్యం

**రైతుల అరటి తోటను ధ్వంసం చేసి హై టెన్షన్ విద్యుత్ టవర్ల నిర్మాణానికి పూనుకున్న మెగా కంపెనీ.**

**మెగా కంపెనీ పై, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలి**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్.**

**ఓర్వకల్లు ప్రతినిధి, మే 20(రిపబ్లిక్ న్యూస్)**


ఓర్వకల్లు మండలం కాల్వ గ్రామంలో మెగా కంపెనీ వారు నిర్మిస్తున్న టవర్స్ స్తంభాల పనులను అడ్డుకున్నారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న సిఐటియు మండల కార్యదర్శి జి శ్రీధర్ రైతు సంఘం నాయకులు బి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం కాల్వ గ్రామంలో ఖాసీం, భాస్కర్ అనే రైతులపై మెగా కంపెని దౌర్జన్యానికి ఒడిగట్టింది. రైతులకు రక్షణ కల్పించాల్సిన ఓర్వకల్లు పోలీసులు మెగా కంపెనీ కి వత్తాసు పలుకుతూ రైతుల మీదనే దౌర్జన్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను రైతుల అరటి తోటలో రైతుల అనుమతి లేకుండా మెగా కంపెనీ అరటి చెట్లను ధ్వంసం చేసి హై టెన్షన్ విద్యుత్ టవర్ల నిర్మాణానికి పూనుకున్నది. ఒక్కొక్క టవర్ సుమారుగా 10 సెంట్లు విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. టవర్ల నిర్మాణం,విద్యుత్ హైటెన్షన్ లైన్ల ఏర్పాటుతో తమ భూములకు విలువ



కోల్పోతాయని తమకు నష్టపరిహారం ఇవ్వకుండా దౌర్జన్యంగా మా భూములలో అరటి తోటలు ధ్వంసం చేసి హై టెన్షన్ విద్యుత్ టవర్ల నిర్మాణం ఎలా వేస్తారని రైతులు మెగా కంపెనీ అధికారులను సిబ్బందిని ప్రశ్నించారు. రైతుల పంట పొలాలలో అక్రమంగా మెగా కంపెనీ చేస్తున్న దౌర్జన్యాన్ని రైతుల పంట పొలాలలో హై టెన్షన్ విద్యుత్ టవర్ల నిర్మాణానికి మెగా కంపెనీకి పోలీసులు సహకరించడాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నది. రైతులు, సామాన్య ప్రజల రక్షణ, శాంతి భద్రతలు కాపాడేందుకా లేక కార్పొరేట్ విద్యుత్ కంపెనీల కొరకా అనే సందేహం కలుగుతున్నదని తక్షణమే కర్నూలు జిల్లా ఎస్పీ, మరియు కలెక్టర్ జోక్యం చేసుకొని ఓర్వకల్లు పోలీసుల యొక్క ఏకపక్ష ధోరణి పై విచారణ జరిపి రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని కోరుచున్నాము. రైతుల అనుమతి లేకుండా రైతుల భూమిలో ప్రవేశించి వారి పొలంలో ఉన్న అరటి కొబ్బరి పంటలను ద్వంసం చేసి అక్రమంగా విద్యుత్ టవర్ల నిర్మాణానికి పూనుకుంటున్న మెగా కంపెనీ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బుగ్గ రాముడు సూర్యనారాయణ మధుసూదన్ బాబు ప్రసాద్ రైతులు కాసీం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం

**పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ నాయక్**



**అనంతపురం / గుంతకల్లు క్రైమ్,మే 20,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలో లక్కీ వైన్ షాప్ వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన విషయం తెలిసిందే.మూడు రోజుల క్రితం మద్యం సేవించిన అనంతరం వైన్‌షాప్ మెట్లు దిగుతూ కిందపడిన రామచంద్ర నాయక్ తీవ్ర గాయాల పాలయ్యాడు వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం (జీవీఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ నాయక్ కర్నూలు ప్రభుత్వాస్పత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తన వంతు సాయంగా రూ.5 వేల నగదును కుటుంబానికి అందజేశారు.

**ఎక్సైజ్ శాఖ అధికారులు, షాప్ యాజమాన్యం నిర్లక్ష్యం**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైన్‌షాప్‌ల వద్ద భద్రతా చర్యలు లేకపోవడం, మెట్ల వద్ద రక్షణ ఏర్పాట్లు చేయకపోవడం వంటి అంశాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు, షాప్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవింద నాయక్, జీవీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకల రామాంజనేయులు, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిపిఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ విజేతలకు బహుమతి అందజేసిన గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి మే 20 (రిపబ్లిక్ న్యూస్ )**

గుత్తి పట్టణం లో ఫుట్బాల్ గ్రౌండ్ యందు జీపీఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ నిర్వహించారు.

ముందుగా ఎల్లో స్టార్స్ టీం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది మొదట పది ఓవర్లకి ఎల్లో స్టార్స్ టీం 92/7 పరుగులు సాధించింది. రెండో బ్యాటింగ్ దిగిన రాజాపురం కింగ్స్ 75/9 నష్టపోయి ఎల్లో స్టార్ టీమ్ విన్నర్స్ గా నిలిచింది రరాజాపురం కింగ్స్ టీం రన్నర్గా పిలిచింది. జిపిఎల్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ కు స్థానిక ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

జిపిఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ కు మొదటి బహుమతి గుత్తి పట్టణ అధ్యక్షులు ఎంకే చౌదరి 50,000 రూపాయలు, రెండో బహుమతి గుత్తి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్ 25,000 రూపాయలు



అందించడం జరిగినది అలాగే ట్రోఫి స్పాన్సర్స్ గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు యర్రగుడి రమేష్, ఆర్ఎస్ యువ నాయకుడు రాజా జీపీఎల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ కు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ గా గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్ లక్ష్మణ్ చౌదరి, డ రైటర్ రామకృష్ణ, బండగేరి రవి




ఆర్గనైజర్స్ గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ క్రీడలు ప్రోత్సహించడంలో చాలా సంతోషమని అలాగే గెలుపు ఓటములు సహజమని తెలియజేశారు ఇంకా ఇలాంటి క్రికెట్ టోర్నమెంటులో ఎన్నో పెట్టి యువతను ప్రోత్సహిస్తామని తెలియజేశారు



గెలిచినవారు ఎక్కువ ఓడిన వారు తక్కువ కాదని అందరూ సమానులని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామలింగమయ్య మాజీ కౌన్సిలర్ సుంకన్న తిమ్మప్ప సురేంద్ర అరవింద్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాణ్యం చెంచు కాలనీలో 11 మంది సారా ముద్దాయిల బైండోవర్



**పాణ్యం ప్రతినిధి, మే,20,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ సిబ్బంది. పాణ్యంలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా పాణ్యం చెంచు కాలనీలో గతంలో నాటుసారా కేసుల్లో పట్టుబడిన 11 మంది పాత ముద్దాయిలను అధికారులు గుర్తించారు. అనంతరం వారిని పాణ్యం మండల తహశీల్దార్ ఎదుట హాజరుపరిచారు. ఇకపై తాము ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడబోమని, సత్ప్రవర్తనతో ఉంటామని ముద్దాయిలు హామీ ఇవ్వడంతో.. తహశీల్దార్ వారి నుంచి పూచీకత్తు (బైండోవర్) తీసుకున్నారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# అనంత అభివృద్ధి కోసం దైవసన్నిధిలో ప్రార్థనలు

**పాస్టర్ రెడ్డి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం**





**అనంతపురం సంక్షేమం, మే 20,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అసోసియేషన్ 71వ సర్వసభ్య సమావేశం బుధవారం అనంతపురంలోని యేసు కృపా మందిరంలో పాస్టర్ రెడ్డి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ పి.మార్క్ ప్రార్థనతో ప్రారంభమైంది. అనంతరం దైవ సేవకులు ఆరాధన గీతాలు ఆలపించి దేవుని స్తుతించారు. ముఖ్య ప్రసంగీకులుగా బెంగళూరుకు చెందిన జీసస్ వండర్ ఫుల్ మిషన్‌కు చెందిన రెవ. చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవకునికి ఉండవలసిన ఆత్మీయ సందేశమిచ్చారు. దేవుని సేవకుడు ఆత్మీయ దృష్టి కలిగి దేవుని చిత్తానుసారం జీవించాలని, నిందారహిత జీవితం గడపాలని, దేవుని మహిమను ప్రతిబింబించే వ్యక్తిగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా గౌరవ అతిథులుగా పాల్గొన్న పాస్టర్ డేవిడ్ (బెంగళూరు), ఏపీడబ్ల్యూఏ గౌరవ అధ్యక్షుడు రెవ. డాక్టర్ బందెల రాజు, ఏవో బైబిల్ మిషన్ పాస్టర్ పాల్ కిరణ్ శుభాకాంక్షలు తెలిపారు.

**విద్యార్థి విద్యాభ్యాసానికి రూ.5 వేల ఆర్థిక సహాయం**

అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, శాంతి, ప్రజల సంక్షేమం కోసం సభ్యులందరూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యుడు, కళ్యాణదుర్గంలో పరిచర్య చేస్తున్న పాస్టర్ అబ్రహం కుమార్తె విద్యాభ్యాసానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అతిథులను శాలువాలు, మూమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ పి.మార్క్, సెక్రటరీ పాస్టర్ జీఆర్ ఆనంద్, జాయింట్ సెక్రటరీ పాస్టర్ వి.మనష్షే, ట్రెజరర్ పాస్టర్ కె.జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాస్టర్ శాంత వర్ధన్, పాస్టర్ విజయ్ సింహ, గౌరవ సలహాదారు పాస్టర్ శ్యాంసన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రేమ విందుతో సమావేశం ముగిసింది.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు.

**-వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం**



**మంత్రాలయం, మే, 20,(రిపబ్లిక్ న్యూస్ ):** సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు మంత్రాలయం నియోజకవర్గం కేంద్రంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు మహమ్మద్ షఫీ, నల్లారెడ్డి, మహేష్, బీమా,రాఘవ, తిమ్మప్ప, బడేసా, తిమ్మప్ప, నదిం, రామంజి, భాషా,దస్తగిరి శ్రీనాథ్, నాగరాజు, జగదీష్, గిడ్డయ్య, నరసింహులు, పాకిరి లక్ష్మన్న, గౌస్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర సర్కిల్ నందు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు కేకులు కట్ చేసి బాణసంచా పేల్చి ఘనంగా నిర్వహించారు. అనంతరం మంత్రాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలోఅభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.




# భూ సమస్యల పరిష్కరించడంలో సర్వేయార్ విఫలం

**--సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్**

**మంత్రాలయం, మే, 20,(రిపబ్లిక్ న్యూస్ ):** మండలంలోని భూ సమస్యలు పరిష్కరించడంలో మంత్రాలయం మండల సర్వేయర్ పూర్తిగా విఫలమయ్యారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరూల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రాలయం మండలంలోని భూ సమస్యల పరిష్కరించడంలో మండల సర్వేయర్, మరియు గ్రామాల సర్వేయర్లు పూర్తిగా విఫలమయ్యారని భూ రీ సర్వే ప్రభుత్వానికి చలనాలు కట్టిన సమయానికి పట్టించుకోవడంలేదని రస్తా విషయం గానీ,భూ సరిహద్దులు విషయంలో గాని, చూపించడం లేదు పట్టించుకోవడం లేదు అలాగే రైతులకు నోటీసులు ఇవ్వకుండా వారికి దగ్గర రు 1000 నుండి 15000 దాకా డబ్బులు వసూలు చేస్తున్నారని కొందరు రైతులు తెలిపారు. డబ్బులు ఇచ్చిన వెంటనే సరిహద్దులు చూపిస్తారని ఇలాగా రైతుల నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని సబ్ కలెక్టర్కు, కలెక్టర్కుఆదేశాలు కాలయాపన చేస్తుంటారు. కాబట్టి ఖరీఫ్ సీజన్ రానున్నది వెంటనే భూ సమస్యలు తీర్చి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, గాబ్రెల్, మోహన్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




# తమ్ముడిపై అక్కల దాడి..

**అక్కలపై కేసు నమోదు - ఎస్సై విజయ్ కుమార్**

**మంత్రాలయం, మే, 20,(రిపబ్లిక్ న్యూస్ ):** ఆస్తి పంపకాల విషయంలో తమ్ముడు పై నలుగురు అక్కలు దాడి కేసు నమోదు చేసిన ఎస్ఐ విజయ్ కుమార్, బుధవారం ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ మండలం మాధవరం గ్రామంలో ఆస్తి పంపకాల విషయంలో తమ్ముడిపై నలుగురు అక్కలు దాడి చేశారు హాలిగెరకు చెందిన పూజారి రామకృష్ణ తన తల్లితో కలిసి మాధవరంలో ఉంటున్నాడు. అక్కలు హైమవతి, రాజేశ్వరి, జయలక్ష్మి, సరస్వతి ఆస్తి భాగం కోసం గొడవపడి, ఇనుప పైపుతో తమ్ముడి తలపై బలంగా కొట్టారు. గాయపడిన రామకృష్ణ ఫిర్యాదు చేయడంతో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మండలం.



**రైల్వేకోడూరు మే 20 రిపబ్లిక్ న్యూస్.**

మండల కేంద్రం పుల్లంపేట వాస్తవ్యుడు మండలం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిగూడెంలో బుధవారం కలిసినట్లు ఒక ప్రకటనలో ఆయన తెలియజేశారు ఇటీవల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నన్ను పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించినందుకు కృతజ్ఞతగా ఆయన కలిసి ధన్యవాదములు తెలియజేశాను. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికలలో పార్టీ అభివృద్ధికి గెలుపుకు శాయి శక్తుల కృషి చేస్తానని ఆయనకు హామీ ఇవ్వడం జరిగినది.

# బాల్రెడ్డిపల్లిలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు.







**రైల్వే కోడూరు మే 20 రిపబ్లిక్ న్యూస్.**

బాల్రెడ్డిపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు కల్పిస్తూ సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమం నిర్వహించారు. హార్టికల్చర్ విభాగానికి చెందిన చంగల్ రాయుడు ఆధ్వర్యంలో మండల ఇన్‌చార్జి, ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ బుల్లయ్య పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా రైతు కల్వకుంట్ల శివారెడ్డి పొలంలో పీఎండీఎస్ 32 రకాల విత్తనాలతో సీడ్ బాల్స్ తయారు చేశారు. ప్రతి రైతు కూడా ఇదే విధానాన్ని అనుసరించాలని సెంటర్ ఓ నాగేంద్ర రైతులకు సూచించారు. మహిళా రైతులు ప్రతి ఇంటిలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రకృతి వ్యవసాయం వైపు ముందుకు రావాలని అవగాహన కల్పించారు.

సీడ్ బాల్స్ తయారీలో బీజామృతం, బంకమన్ను, ఘనజీవామృతం, బూడిద కలపడం వల్ల విత్తనాలు క్రిమికీటకాల నుండి రక్షణ పొందుతాయని తెలిపారు. చీమలు తినకుండా ఉండటంతో పాటు, వర్షం పడే వరకు విత్తనాలు చెడిపోకుండా భద్రంగా ఉంటాయని చెప్పారు. వర్షం కురిసిన అనంతరం అవి సులభంగా మొలకెత్తుతాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఐసిఆర్పి, టీఐసిఆర్పి మహిళా రైతులు పాల్గొని సీడ్ బాల్స్ తయారీలో భాగస్వాములయ్యారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించి మంచి దిగుబడులు సాధించాలని మండల ఇన్‌చార్జి మాస్టర్ ట్రైనర్ బుల్లయ్య సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతుడు చింత మనోహర్‌రెడ్డి

**అనంతపురం క్రైం, మే 20,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం నగరంలోని తపోవనం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో విషాదాన్ని నింపింది. బుధవారం గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికుల వివరాల మేరకు.. శింగనమల నియోజకవర్గ పరిధిలోని నిదనవాడ గ్రామానికి చెందిన చింత మనోహర్‌రెడ్డి అనంతపురం వైపు వస్తున్న సమయంలో వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. అనంతరం మనోహర్‌రెడ్డి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మే 31న నంద్యాలలో 'సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన' 10వ వార్షికోత్సవ మహాసభ

**..సీమ హక్కుల సాధనకై ప్రజలు, మేధావులు కదిలిరావాలని పిలుపు.**

**..రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో కరపత్రాల విడుదల.**



**నంద్యాల మే 20,(రిపబ్లిక్ న్యూస్):**

రాయలసీమ సాగునీటి హక్కుల సాధనే ధ్యేయంగా, ప్రజా చైతన్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ నెల మే 31న నంద్యాలలో సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 10వ వార్షికోత్సవ మహాసభను నిర్వహించనున్నట్లు రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రకటించింది. బుధవారం నంద్యాలలోని సమితి కార్యాలయంలో ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమితి కార్యవర్గ సభ్యులు ఈ మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.

ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ.. 2016 మే 31న సుమారు 30,000 మంది ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని నిర్వహించిన 'సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన' ఉద్యమం ఒక చరిత్ర సృష్టించిందని గుర్తుచేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి దశాబ్దం (10 ఏళ్లు) పూర్తయినప్పటికీ, రాయలసీమకు జరగాల్సిన న్యాయం ఇంకా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభ కేవలం ఒక వేడుక కాదు, సీమ ఆత్మగౌరవ గర్జన అని, హక్కుల సాధనకై సాగే మరో సంకల్ప ఘడియ అని స్పష్టం చేశారు. బచావత్ ట్రిబ్యునల్ మరియు ఏపీ పునర్విభజన చట్టం–2014 ప్రకారం రాయలసీమలోని 90 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమిలో.. 22 లక్షల ఎకరాలకు సాగునీటి హక్కులు ఉన్నాయి. కానీ, పాలకుల నిర్లక్ష్యం, అసంపూర్ణ ప్రాజెక్టుల వల్ల నేడు కేవలం 8 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుతడి పంటలు, ఉద్యానవన పంటలకు మద్దతు ధరలు లేకపోవడంతో సీమ వ్యవసాయం తిరోగమన దిశలో పడిపోయిందనీ.. పాలనా, అభివృద్ధి వికేంద్రీకరణను నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ ప్రాంతం మరింత వెనుకకు నెట్టబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం గడిచినా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, హైకోర్టు ఏర్పాటు, కడప ఉక్కు కర్మాగారం, అనంతపురం ఏఐఎంఎస్, సీడ్ ఉ హార్టికల్చర్ హబ్‌లు, జాతీయ స్థాయి విద్యా–వైద్య సంస్థలు, పరిశ్రమలు మరియు ఉపాధి అవకాశాలు ఇప్పటికీ కేవలం హామీలుగానే మిగిలిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, రాయలసీమ ప్రజల ఆశలు, ఆకాంక్షలను గట్టిగా వినిపించడానికి, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందించడానికి ఈ మహాసభ వేదిక కానుందని సమితి నాయకులు తెలిపారు.

మే 31న చాబోలు మెట్ట దగ్గర ఏ ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు జరిగే ఈ మహాసభకు రాయలసీమ వ్యాప్తంగా ఉన్న రైతులు, యువత, మేధావులు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గ సభ్యులు ఏరువ రామచంద్రారెడ్డి, పట్నం రాముడు, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, భాస్కర్ రెడ్డి, రాఘవేంద్ర గౌడ్, మనోజ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పరిశీలించిన కలెక్టర్ డా. ఏ. సిరి, ఎమ్మెల్యే గౌరు చరిత.



**కర్నూలు/కల్లూరు మే 20,(రిపబ్లిక్ న్యూస్):**

కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామంలో ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ విధానంలో సాగుచేస్తున్న పంటలను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.

అనంతరం గ్రామానికి చెందిన రైతు మోహన్ పొలంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎమ్మెల్యే గౌరు చరిత కలిసి పీఎండీఎస్ విధానంలో విత్తనాలు చల్లి సాగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని వారు సూచించారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**.నిర్లక్ష్యం సహించము.**

**..ప్రతి రోగి వివరాలను ఆబా పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి.**

**..ఉలిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**

**..జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ.సిరి.**



**కర్నూలు, మే 20,(రిపబ్లిక్ న్యూస్):**

రోగులకు మెరుగైన వైద్యం అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని, ప్రతి రోగి వివరాలను ఆబా పోర్టల్ లో తప్పకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.

బుధవారం కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధాల నిల్వలు, వ్యాక్సినేషన్ మందుల అందుబాటు, ఫార్మసీ నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మందులు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యాక్సినేషన్‌కు సంబంధించిన మందుల నిల్వలు, వాటి వినియోగ విధానం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి రోజువారీగా ఎంతమంది ఓపీకి వస్తున్నారు? ఏ రకాల వ్యాధులతో చికిత్స కోసం ప్రజలు వస్తున్నారు? అనే అంశాలపై వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆరా తీశారు. దీనికి స్పందించిన వైద్యాధికారులు రోజుకు సుమారు 30 నుంచి 50 మంది వరకు ఓపీకి వస్తున్నారని తెలిపారు. ప్రధానంగా బీపీ, షుగర్, ఒళ్ళు నొప్పులు, కుక్క కాటు కేసులు, వడదెబ్బలకు సంబంధించిన సమస్యలతో ప్రజలు చికిత్స కోసం వస్తున్నారని వివరించారు. అనంతరం ఆసుపత్రి రికార్డులను పరిశీలించిన కలెక్టర్, ప్రతి రోగి వివరాలను ఆబా పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఆరోగ్య సేవల్లో డిజిటల్ నమోదు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, రోగుల ఆరోగ్య సమాచారం సమగ్రంగా నమోదైతే భవిష్యత్తులో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులు మరియు వారి కుటుంబ సభ్యులతో కూడా కలెక్టర్ మాట్లాడి వైద్య సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది సమయానికి అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారని, చికిత్స సంతృప్తికరంగా ఉందని ప్రజలు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాలు పూర్తయిన మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లను సొసైటీ లకు అప్పగించాలి.

**..నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న ఎంపీఎఫ్‌సీ లను త్వరితగతిన పూర్తి చేయాలి.**

**..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**






**కర్నూలు, మే 20,(రిపబ్లిక్ న్యూస్):** నిర్మాణాలు పూర్తయిన మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లను సొసైటీ లకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ కు సంబంధించిన జిల్లా స్థాయి ఇంప్లిమెంటేషన్ కమిటీ (డీఎల్ఐసీ) సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్న 23 ఎంపీఎఫ్‌సీ లను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మార్కెటింగ్ ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు.50 గోదాముల నిర్మాణాలు పూర్తయినప్పటికీ కేవలం 5 మాత్రమే సొసైటీ లకు స్వాధీనం చేశారని, త్వరితగతిన మిగిలిన సెంటర్లను కూడా హ్యాండోవర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా కో ఆపరేటివ్ అధికారిని ఆదేశించారు.సమావేశంలో డిసిఓ శిరీష, కే డి సి సి బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉమామహేశ్వర రెడ్డి, ఏపీ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ రంగనాథ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి, మార్కెటింగ్ ఏడి నారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# అవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**జమియత్ ఉలేమా చీఫ్**

**ఈ పవిత్ర జంతువు చుట్టూ విద్వేషపూరిత ప్రసంగాలు, దాడులు జరుగుతున్నాయని వ్యాఖ్య**



ఆవును 'జాతీయ జంతువు'గా ప్రకటించాలని జమియత్ ఉలేమా-ఎ-హింద్ అధ్యక్షుడు మౌలానా సయ్యద్ అర్షద్ మదానీ బుధవారం అన్నారు. మైనారిటీ వర్గంపై జరుగుతున్న విద్వేషపూరిత ప్రసంగాలు, దాడుల వెనుక ఈ పవిత్ర జంతువు చుట్టూ అల్లుకున్న విభజన రాజకీయాలే మూలకారణమని ఆయన పేర్కొన్నారు. విద్వేష రాజకీయాలు, పెరుగుతున్న మూకదాడుల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆవును 'జాతీయ జంతువు'గా ప్రకటించడం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుందని మదానీ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు.ఆవును జాతీయ జంతువుగా ప్రకటించకుండా కేంద్ర ప్రభుత్వాన్ని ఎవరు అడ్డుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. దేశంలోని మెజారిటీ వర్గం ఆవును పవిత్ర జంతువుగా మాత్రమే కాకుండా, తల్లిగా కూడా భావిస్తుందని తెలిపారు. ఆవు పేరుతో జరిగే రాజకీయ ఆట ఇకనైనా అంతం కావాలని ఆకాంక్షించారు. మతం పేరుతో జరిగే రాజకీయాల వల్ల ఎవరి ప్రాణాలు పోకూడదని అన్నారు. దేశంలో మత విభజన, విద్వేష రాజకీయాలకు శాశ్వత పరిష్కారం కావాలని అన్నారు.

గోమాంసం విషయంలో వివిధ రాష్ట్రాలలో వివిధ చట్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. మతవిద్వేషంతో కూడిన దాడులు భక్తి అనబడదని, రాజకీయ కుతంత్రాలు అన్నారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటిస్తే మత విద్వేష సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఇందు కోసం అన్ని రాష్ట్రాల్లో ఒకే విధమైన చట్టం ఉండాలని అన్నారు.



# డ్రాగన్ గ్లింప్స్ రిలీజ్

## సోషల్ మీడియాలో షేక్



దర్శకుడు ప్రశాంత్ నీల్, తారక్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైటిల్‌ను చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటిస్తూ పవర్‌ఫుల్ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఎన్టీఆర్ పుట్టినరోజు కానుకగా ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. మే 19 అర్ధరాత్రి తారక్ బర్త్‌డేకి కొన్ని నిమిషాల ముందే విడుదలైన ఈ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.

ప్రశాంత్ నీల్ తన మార్క్ డార్క్ థీమ్‌తో ఏకంగా 4 నిమిషాల 28 సెకండ్ల నిడివితో ఒక భారీ విజువల్ వండర్‌ను ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఈ గ్లింప్స్ వీడియో 1967 నాటి అంతర్జాతీయ ఓపియం బ్యాక్‌డ్రాప్‌లో, గోల్డెన్ ట్రయాంగిల్ నేపథ్యంలో సాగే ఒక క్రూరమైన, హింసాత్మకమైన చీకటి ప్రపంచాన్ని కళ్లకు కట్టింది. ఇందులో హీరోయిన్ రుక్మిణి వసంత్ వాయిస్ ఓవర్‌తో కథా నేపథ్యాన్ని, అందులోని పాత్రలను పరిచయం చేస్తూ చివరగా అసలైన 'డెవిల్'ను ఎంట్రీ చేయించారు. అఫ్ఘాన్ ట్రేడింగ్ కంపెనీకి 'చీఫ్ అసస్సిన్' (ప్రధాన హంతకుడు) అయిన 'లూగర్'అనే అత్యంత భయంకరమైన పాత్రలో ఎన్టీఆర్ లుక్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. ఈ గ్లింప్స్‌లో ఎన్టీఆర్ రఫ్ అండ్ లీన్ లుక్, గంభీరమైన కళ్లు అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఒక సీన్ లో శవాల దిబ్బపై నిలబడి ఎన్టీఆర్ చెప్పే డైలాగ్ థియేటర్లలో విసిల్ వర్తీగా నిలవడం ఖాయం. 'దేవుడు నాకో గొప్ప వరం ఇచ్చాడు.. ట్రిగ్గర్ నొక్కగానే మర్చిపోవడం' అంటూ తారక్ బేస్ వాయిస్‌తో చెప్పిన డైలాగ్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ప్రశాంత్ నీల్ సృష్టించిన ఈ సరికొత్త ప్రపంచంలో ఎన్టీఆర్ క్యారెక్టరైజేషన్ మునుపెన్నడూ చూడని విధంగా, ఒక ఊరమాస్ బీస్ట్ మోడ్లో ఉంది. ఈ భారీ యాక్షన్ డ్రామాలో బాలీవుడ్ ఎవర్ గ్రీన్ స్టార్ అనిల్ కపూర్ ఇండియన్ నార్కోటిక్స్ బ్యూరో చీఫ్ 'రఘువీర్ రాథోడ్'గా ఒక పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తుండగా, బిజు మీనన్, ఖుష్బూ సుందర్, అశుతోష్ రాణా, గురు సోమసుందరం, రాజీవ్ కనకాల వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. రవి బస్రూర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరియు భువన్ గౌడ విజువల్స్ ఈ గ్లింప్స్‌ను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం 5 భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 11, 2027న థియేటర్లలోకి రానుంది.

## దురంధర్-2పై హైకోర్టులో వ్యాజ్యం

బాక్సాఫీసు వద్ద రికార్డు సృష్టించిన 'ధురంధర్ 2' కు ఇప్పుడు ఓ చిక్కు ఎదురైంది. ఈ సినిమాలో సాయుధ దళాల కార్యకలాపాల వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. సశస్త్ర సీమా బల్ లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దీపక్ కుమార్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఆ సినిమా కల్పిత కథ కావచ్చుని, కానీ భద్రతాదళ సిబ్బంది లేవనెత్తిన ఆందోళనలనూ విస్మరించలేమని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణలపై విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ని ఆదేశించింది. ఈ సినిమా స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ హీరోగా దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చిలో విడుదలై, రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. విదేశాల్లో ఇప్పటికే 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ.. భారత్‌లో జూన్ 5 నుంచి ఓటీటీ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమింగ్ కానుంది. జూన్ 4న రాత్రి 7గంటలకు డిజిటల్ ప్రీమియర్ ఉండనుంది.

## బాలకృష్ణ మూవీలో మంచు మనోజ్





'వీర సింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత బాలయ్య, గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నటుడు మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్న దర్శకుడు, మనోజ్ పోషించబోయే పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, థియేటర్లలో ఆ మ్యాజిక్‌ను ప్రేక్షకులు ఎప్పుడు చూస్తారా అని తాను ఎంతగానో ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. కాగా ఈ సినిమాలో మనోజ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. గతంలో 'ఊ..కొడతారా ఉలిక్కిపడతారా' చిత్రంలో కలిసి నటించిన బాలకృష్ణ, మంచు మనోజ్ మళ్లీ కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ భారీ బడ్జెట్ మూవీలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తుండటం విశేషం. ఇందులో బాలయ్య సరసన కథానాయికగా నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీరామరాజ్యం', 'జైసింహా' వంటి ఘనవిజయాల తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న నాలుగో చిత్రం ఇది కావడంతో ఈ జంట మరోసారి బాక్సాఫీస్ వద్ద మేజిక్ రిపీట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఎస్.ఎస్. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా.. వృద్ధి సినిమాస్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

## ఫిలిం ఛాంబర్ పదవికి సునీల్ నారంగ్ రాజీనామా



తెలంగాణ చిత్ర పరిశ్రమలో ఒక అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ స్టేట్ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష పదవికి ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్, ఏషియన్ మల్టీప్లెక్స్‌ల అధినేత, నిర్మాత సునీల్ నారంగ్ హఠాత్తుగా రాజీనామా చేశారు. కేవలం వ్యక్తిగత కారణాల వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంటూ ఆయన ఫిలిం ఛాంబర్‌కు అధికారికంగా ఈమెయిల్ ద్వారా తన రాజీనామా లేఖను పంపించారు. సునీల్ నారంగ్ సమర్పించిన ఈ రాజీనామాను ఫిలిం ఛాంబర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ అత్యవసరంగా సమావేశమై ఆమోదించింది.అయితే, చిత్ర పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ రాజీనామా వెనుక టాలీవుడ్‌లో గత కొంతకాలంగా నడుస్తున్న 'పర్సంటేజీ విధానం' వివాదమే ప్రధాన కారణమని తెలుస్తోంది. థియేటర్ల నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా మల్టీప్లెక్స్‌ల తరహాలోనే కలెక్షన్ల పర్సంటేజీ సిస్టమ్ (షేరింగ్ విధానం) అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. కానీ, టాలీవుడ్‌కు చెందిన పలువురు అగ్ర నిర్మాతలు మాత్రం ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ వివాదం రోజురోజుకూ ముదరడం, ఎగ్జిబిటర్ల తరఫున నిలబడిన సునీల్ నారంగ్‌పై కొంతమంది నిర్మాతల నుండి తీవ్ర ఒత్తిడి, విమర్శలు రావడంతోనే ఆయన తీవ్ర అసంతృప్తితో పదవి నుంచి తప్పుకున్నట్లు ఫిలిం నగర్‌లో గట్టిగా వినిపిస్తోంది.ఈ హఠాత్ పరిణామంతో ఖాళీ అయిన అధ్యక్ష స్థానాన్ని భర్తీ చేసేందుకు ఫిలిం చాంబర్ వర్గాలు వేగంగా అడుగులు వేస్తున్నాయి. ప్రస్తుత సమాచారం ప్రకారం, రేపు తెలంగాణ స్టేట్ ఫిలిం చాంబర్ నూతన అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు ప్రత్యేకంగా ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టాలీవుడ్‌లో థియేటర్ల యజమానులకు, నిర్మాతలకు మధ్య పంతాలు నడుస్తున్న ప్రస్తుత తరుణంలో రాబోయే కొత్త అధ్యక్షుడు ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తారనేది ఇప్పుడు ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది.

## మహేష్ బాబు ఫ్యామిలీ నుంచి మరో బ్యూటీ



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు మేనకోడలు, నటి-దర్శకురాలు మంజుల ఘట్టమనేని కూతురు జాన్వీ స్వరూప్ ఘట్టమనేని గుర్తున్నారా? తాజాగా ఈ యంగ్ బ్యూటీ కార్‌లో దిగిన కొన్ని అందమైన ఫోటోలను ఆమె తల్లి మంజుల సోషల్ మీడియాలో షేర్ చేశారు. లైట్ బ్లూ ట్యాంక్ టాప్, బ్లాక్ కార్గో ప్యాంట్స్‌తో క్యాజువల్ స్ట్రీట్ వేర్ లుక్‌లో జాన్వీ మెరిసిపోతోంది. ఈ ఫోటో షూట్ చూసిన నెటిజన్లు ఘట్టమనేని మూడో తరం వారసురాలు హీరోయిన్ మెటీరియల్ అంటూ తెగ పొగిడేస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం..ఘట్టమనేని ఫ్యామిలీ నుండి మరో క్రేజీ ఎంట్రీ: తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఘట్టమనేని ఫ్యామిలీకి ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. లెజెండరీ నటుడు కృష్ణ గారి వారసత్వాన్ని మహేష్ బాబు సూపర్ స్టార్‌గా ముందుకు తీసుకెళ్తున్నారు. ఇప్పుడు అదే ఫ్యామిలీ నుండి మూడో తరం వెండితెరపై సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటికే రమేష్ బాబు కుమారుడు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చేసాడు. త్వరలో అతని మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. వారితో పాటే మంజుల కుమార్తె జాన్వీ స్వరూప్ కూడా హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వడానికి గ్రాండ్‌గా ప్లాన్ చేసుకుంటోంది.

## చిరంజీవి గొప్ప మనసు..

### ఎప్‌సెట్ టాపర్‌ను సత్కరించిన మెగాస్టార్



"నువ్వు స్టేట్ ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకో.. నిన్ను మెగాస్టార్ చిరంజీవి దగ్గరకు తీసుకెళ్లి ఆశీర్వాదం ఇప్పిస్తా" అని ఒక తండ్రి తన కూతురికి ప్రామిస్ చేశారు. పట్టుదలతో కష్టపడి చదివిన ఆ అమ్మాయి తెలంగాణ ఎప్‌సెట్‌లో స్టేట్ టాపర్‌గా నిలిచింది. తాజాగా ఆ 'మెగా' కల కూడా నిజమైంది.

తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో సంచలనం సృష్టించిన ఎం.రుషి వెనక ఓ ఆసక్తికరమైన కథ ఉంది. రుషి తండ్రి చిన్నప్పటి నుంచి చిరంజీవికి పెద్ద అభిమాని. రుషికి కూడా మెగాస్టార్ అంటే చాలా ఇష్టం. దీంతో ఎప్‌సెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధిస్తే స్వయంగా ఆయన దగ్గరకు తీసుకెళ్లి కల్పిస్తానని తండ్రి మాటిచ్చారు. కష్టపడి చదివిన రుషి స్టేట్ టాపర్‌గా నిలిచింది.రుషి సాధించిన ఈ విజయం సాధారణమైనది కాదు. ఇంజినీరింగ్ విభాగంలో గత 40 ఏళ్లుగా (1986 తర్వాత) స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఏకైక అమ్మాయిగా రుషి రికార్డు సృష్టించింది. మగపిల్లలదే హవా అనుకునే ఈ విభాగంలో ఓ అమ్మాయి టాపర్‌గా నిలవడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.తనను కలవడానికి వచ్చిన ఈ యంగ్ అచీవర్‌కు మెగాస్టార్ చిరంజీవి ఘన స్వాగతం పలికారు. రుషి సాధించిన అద్భుతమైన విజయాన్ని అభినందిస్తూ ఆమెను శాలువాతో సత్కరించారు. ల్యాప్‌టాప్ బహుమానంగా ఇచ్చారు. ఇంత చిన్న వయసులోనే తండ్రి మాట కోసం అంతటి కఠినమైన పరీక్షలో టాప్ ర్యాంక్ సాధించడం గొప్ప విషయమని కొనియాడారు.ఇంజినీరింగ్ పూర్తి చేసిన తర్వాత సివిల్స్ రాసి ఐఏఎస్ అధికారిణి కావాలన్నదే తన లక్ష్యమని రుషి చిరంజీవికి వివరించింది. ఆమె సంకల్పాన్ని విన్న మెగాస్టార్ ఎంతో సంతోషించారు. రుషి చదువును ఆపొద్దని.. తన నుంచి ఎలాంటి సహాయం కావాలన్నా మొహమాటం లేకుండా అడగాలని భరోసా ఇచ్చారు.

# తీవ్రమైన వడగాల్పులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, చలివేంద్రాల ఏర్పాటుకు ఆదేశాలు**

**బహిరంగ పనులు ఉదయం, సాయంత్రం వేళల్లోనే నిర్వహించాలి**

**వడదెబ్బ నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, మే 20 (రిపబ్లిక్ న్యూస్):** రానున్న ఏడు రోజుల పాటు జిల్లాలో తీవ్రమైన వడగాల్పులు, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. భారత వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు మధ్య మరియు ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో ఈనెల 20 నుండి 26 వరకు తీవ్రమైన వేడి పరిస్థితులు నెలకొనే అవకాశముందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసర పరిస్థితులు మినహా మధ్యాహ్న వేళల్లో ప్రజలు బయటకు రావద్దని సూచించారు. అవసరమైతే ఉదయం 9 గంటల లోపు లేదా సాయంత్రం 5 గంటల తర్వాత మాత్రమే బయట పనులు చూసుకోవాలని తెలిపారు.

**ద్రవ పదార్థాలు తప్పనిసరిగా తీసుకోవాలి**

ఎండ తీవ్రత కారణంగా శరీరంలో నీటి శాతం తగ్గకుండా తరచూ తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, తలపాగా, పలుచటి పత్తి దుస్తులు వినియోగించాలని తెలిపారు. చిన్నపిల్లలను వాహనాల్లో ఒంటరిగా వదిలివేయకూడదని హెచ్చరించారు.

**కార్మికుల రక్షణకు ప్రత్యేక చర్యలు**

పంచాయతీలు, మున్సిపాలిటీలు, ఉపాధి హామీ పథకం మరియు ఇతర బహిరంగ పనుల్లో పనిచేసే కార్మికుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులను తెల్లవారుజామున లేదా సాయంత్రం వేళల్లో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్మికులకు తాగునీరు, నీడ, విశ్రాంతి సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు.

**ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**

వడగాల్పులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు వార్డు సచివాలయాలు, గ్రామ సచివాలయాలు, సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, ప్రజా ప్రకటన వ్యవస్థలను వినియోగించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డుల ద్వారా ఉష్ణోగ్రత హెచ్చరికలు, జాగ్రత్తల సూచనలు ప్రదర్శించాలని తెలిపారు.



**తాగునీరు, చలివేంద్రాల ఏర్పాటు**

బస్ స్టాండ్లు, మార్కెట్లు, కూడళ్లు, ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, కార్మిక అడ్డాలు వంటి రద్దీ ప్రాంతాల్లో తగిన తాగునీటి సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అవసరమైన చోట చలివేంద్రాలు, తాత్కాలిక నీటి కియోస్క్‌లు, ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

**శీతలీకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

మున్సిపల్ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, వార్డు సచివాలయాలు మరియు ఇతర ప్రభుత్వ భవనాల్లో తాత్కాలిక విశ్రాంతి కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బస్ స్టాప్‌లు, ట్రాఫిక్ జంక్షన్‌లు, మార్కెట్లు, అన్న క్యాంటీన్లు వంటి ప్రజలు అధికంగా గుమిగూడే ప్రాంతాల్లో నీడ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

**బలహీన వర్గాలకు ప్రత్యేక రక్షణ**

వృద్ధులు, నిరాశ్రయులు, వీధి వ్యాపారులు, పారిశుధ్య కార్మికులు, నిర్మాణ కార్మికులు వంటి బలహీన వర్గాలను గుర్తించి వారికి అవసరమైన సహాయం అందించాలని అధికారులకు సూచించారు. వార్డు స్థాయి బృందాల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స సామగ్రి, తాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

**వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే చికిత్స**

తలనొప్పి, అలసట, వాంతులు, అధిక దాహం, స్పృహ తప్పడం వంటి వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే బాధితులను సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు వడదెబ్బ నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు.

**పారిశుద్ధ్యం, నీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి**

పట్టణ స్థానిక సంస్థలు పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, మురుగు కాలువల శుభ్రత పనులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి సరఫరా వ్యవస్థలను తనిఖీ చేసి లీకేజీలు వెంటనే సరిచేయాలని, క్లోరినేషన్ మరియు నీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.

**నియంత్రణ గదులు అప్రమత్తంగా ఉండాలి**

వేడి సంబంధిత ఫిర్యాదులు, తాగునీటి సమస్యలు, అత్యవసర పరిస్థితుల పరిష్కారం కోసం నియంత్రణ గదులు 24 గంటలు క్రియాశీలంగా ఉండాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణ స్పందన చర్యలు చేపట్టాలని సూచించారు.

**జంతువులు, పక్షుల కోసం నీటి ఏర్పాట్లు**

వీధి జంతువులు, పక్షుల కోసం పార్కులు, మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో నీటి గిన్నెలు, మట్టి కుండలు ఏర్పాటు చేసి వాటిని క్రమం తప్పకుండా నింపాలని పట్టణ స్థానిక సంస్థలకు సూచించారు.

**ముందస్తు చర్యలతో ప్రాణనష్టం నివారించాలి**

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎండ తీవ్రత వల్ల ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు.

# సున్నిపెంట భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు

**రూ.10 కోట్లతో సున్నిపెంటలో రోడ్లు, తాగునీటి అభివృద్ధి పనులు వేగవంతం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, మే 20 (రిపబ్లిక్ న్యూస్):** శ్రీశైలం డ్యామ్ పరిసర ప్రాంతాల అభివృద్ధి, భూముల వినియోగం, ప్రభుత్వ ప్రణాళికలు మరియు ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. మంగళవారం సున్నిపెంటలో రూ.10 కోట్ల నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆస్తులన్నీ ప్రజలకే చెందుతాయని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీలు, ఆసుపత్రులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సున్నిపెంట ప్రాంతంలో మరిన్ని డ్రైనేజీలు, అంతర్గత రహదారుల అవసరం ఉన్నట్లు గుర్తించామని, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే అంచనాలు సిద్ధం చేసి, త్వరలోనే పరిపాలనా మంజూరులు పొందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'జలహారతి' కార్యక్రమం సందర్భంగా శ్రీశైలం డ్యామ్ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు, స్థానిక ఎమ్మెల్యే ప్రాంత అభివృద్ధి అవసరాలు, రహదారుల పరిస్థితిని వివరించారని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం డ్యామ్ నిర్మాణ చరిత్రను ప్రస్తావిస్తూ, 1963 జూలై 19న డ్యామ్‌కు పునాది పడిందని గుర్తు చేశారు. అప్పట్లో ఈ ప్రాంతం మొత్తం అటవీ శాఖ పరిధిలో ఉండేదని, రిజర్వ్ ఫారెస్ట్ మరియు వైల్డ్‌లైఫ్ శాంక్చురీ నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. అనంతరం డ్యామ్ నిర్మాణ అవసరాల కోసం అటవీ భూమిని డీ-రిజర్వ్ చేసి, 1964 నుంచి 1968 మధ్యకాలంలో సుమారు 1468 ఎకరాలను శ్రీశైలం డ్యామ్ నిర్మాణానికి కేటాయించారని, ప్రస్తుతం ఆ భూములు నీటి పారుదల శాఖ పరిధిలో ఉన్నాయని వివరించారు. ఇటీవల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించిన భూసర్వేలో కొండవాలు ప్రాంతాల్లో భూమి జారిపోవడంతో ప్రస్తుతం 1427 ఎకరాల 24 సెంట్ల భూమి అందుబాటులో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. సర్వే ప్రకారం ఈ ప్రాంతంలో ఇళ్లు, వాణిజ్య సముదాయాలు కలిపి మొత్తం 5,824 నిర్మాణాలు ఉండగా, 22 వేలకుపైగా జనాభా నివసిస్తున్నట్లు వెల్లడించారు. డ్యామ్ నిర్మాణం మరియు కాలువల నిర్మాణానికి సుమారు 450 ఎకరాల భూమిని వినియోగించారని తెలిపారు. మిగిలిన భూమిలో ఇరిగేషన్ శాఖ ఉద్యోగుల కోసం వివిధ కేడర్లకు చెందిన సిబ్బందికి సుమారు 2,360 క్వార్టర్స్ నిర్మించారని కలెక్టర్ చెప్పారు. అదనంగా పాఠశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు, ఆసుపత్రి, పోస్టాఫీస్, బ్యాంకులు తదితర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు భూములను కేటాయించారని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన ప్రజలు కూడా ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. సున్నిపెంట ప్రాంత భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల అభిప్రాయాలను సేకరించే ప్రక్రియను ప్రజల సౌలభ్యం దృష్ట్యా పొడిగించామని, ఇంకా సమస్యలపై దరఖాస్తులు ఇవ్వని వారికి గురు, శుక్ర, శనివారాల వరకు అదనపు అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి వినతిపత్రం, రిటన్ స్టేట్మెంట్‌ను సమగ్రంగా పరిశీలించి క్రోడీకరించి ప్రభుత్వం మరియు గౌరవ న్యాయస్థానానికి పూర్తి స్థాయి నివేదిక సమర్పించనున్నట్లు కలెక్టర్ వివరించారు. గతంలో జారీ చేసిన జీవోలు, రెగ్యులరైజేషన్ విధానాలు, ప్రభుత్వ ఉత్తర్వులను సమగ్రంగా అధ్యయనం చేసి, సున్నిపెంట వాస్తవ్యులకు భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఉద్యోగులు లేదా రిటైర్డ్ ఉద్యోగులు అనే తేడా లేకుండా, ఎవరైనా ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు 125 ఎకరాల భూమి, సుమారు 2,300 ఇళ్లను సర్వే పరిధిలోకి తీసుకున్నామని, మిగిలిన ప్రాంతాలపై కూడా పూర్తి స్థాయి హోలిస్టిక్ అధ్యయనం చేపట్టి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలు రిటన్ స్టేట్మెంట్ సమర్పించినందుకే వెంటనే ఖాళీ చేయించే పరిస్థితి ఉండదని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఈ ఏడాది రోడ్ల నిర్మాణానికి కేటాయించిన రూ.25 కోట్లలో దాదాపు రూ.10 కోట్లు సున్నిపెంట ప్రాంతానికే మంజూరు కావడం ప్రజల పట్ల ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ, సున్నిపెంట గ్రామ ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజలు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు అందజేస్తున్న నోటీసులను స్వీకరించి,





ప్రభుత్వం గతంలో జారీ చేసిన ఇంటి పట్టాలు, సంబంధిత పత్రాలను సమాధానంగా సమర్పించాలని ప్రజలకు సూచించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సున్నిపెంట ప్రజలకు అన్యాయం జరగనివ్వబోమని, గ్రామ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే రోడ్లు, త్రాగునీటి సదుపాయాల కోసం రూ.10 కోట్లు మంజూరు చేశామని, త్వరలోనే ఇంటింటికీ కుళాయి ద్వారా ప్రతిరోజూ తాగునీరు అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామంలోని ఎక్కువ భాగం వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యిందని, మిగిలిన పనులను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. అర్హులైన వారికి పక్కా గృహాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ వెంకట శివ, పంచాయతీరాజ్ ఈఈ నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కర్నూలుసబ్ డివిజన్ ఇన్ ఫుడ్ డీలర్స్ అవగాహన సదస్సు





**కర్నూలు ప్రతినిధి, మే 20(రిపబ్లిక్ న్యూస్)** ఖరీఫ్-2026 సీజన్‌కు సంబంధించిన ముందస్తు సన్నద్ధతలో భాగంగా కర్నూలు ఉపవిభాగ ఇన్‌పుట్ డీలర్ల సమావేశం ఉద్యాన భవన్, కర్నూలులో జిల్లా వ్యవసాయ అధికారి పి. ఎల్. వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించబడింది.

ఈ సమావేశంలో టెక్నికల్ ఏఓ వర్ధన్ రెడ్డి, కొడుమూరు వ్యవసాయ అధికారి శ్రీ రవి ప్రకాష్, కల్లూరు వ్యవసాయ అధికారి విష్ణువర్ధన్, కర్నూలు వ్యవసాయ అధికారి రూఫస్ రోనాల్డ్, ఓర్వకల్లు వ్యవసాయ అధికారి మధుమతి, బెలగల్ వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ పాల్గొన్నారు. ఉపవిభాగ పరిధిలోని ఇన్‌పుట్ డీలర్లు సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి పి. ఎల్. వరలక్ష్మి డీలర్లకు క్రింది సూచనలు చేశారు,,1. విత్తనాలు మరియు ఎరువుల స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి.2. బిల్ బుక్స్ మరియు ఈ-పాస్ విక్రయాల నమోదులను సరిగా నిర్వహించాలి.3. డీబీటీ నమోదు చేసిన వివరాలు జారీ చేసిన బిల్లులకు పూర్తిగా అనుగుణంగా ఉండాలి.4. పానిక్ సేల్స్ చేయరాదు.5. అనధికారిక అంతరాష్ట్ర ఎరువుల రవాణా నిషేధం.6. సబ్సిడీ ఎరువులను పారిశ్రామిక అవసరాలకు మళ్లించరాదు.7. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎరువులు మరియు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్లను పొదుపుగా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలి.8. అధిక మోతాదులో యూరియా వినియోగించకుండా రైతులకు సూచనలు ఇవ్వాలి. అవసరానికి మించి యూరియా వినియోగించడం వల్ల చీడపీడలు మరియు వ్యాధులు పెరిగి రైతుల సాగు ఖర్చులు అధికమయ్యే అవకాశం ఉందని తెలిపారు.9. భారతి మాత బచావో"లో భాగంగా నేల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో స్లాటర్ హౌస్ యజమానులతో నంద్యాల వన్ టౌన్ పోలీసుల సమావేశం

**నిబంధనలు ఉల్లంఘించరాదని ఆదేశాలు.**




**నంద్యాల క్రైం, మే 20, (రిపబ్లిక్ న్యూస్):** రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఎస్పీ జావళి సూచనలతో నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్లాటర్ హౌస్ (కసాయి ఖానా) యజమానులు మరియు కార్మికులతో పోలీసులు ఒక ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. పండుగను శాంతియుత వాతావరణంలో, చట్ట నిబంధనలకు లోబడి జరుపుకునేలా చూడటమే ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. ఈ సందర్భంగా స్లాటర్ హౌస్ నిర్వాహకులకు మరియు ప్రజలకు పోలీసులు క్రింది ముఖ్యమైన సూచనలను జారీ చేశారు

**ముఖ్యమైన సూచనలు నిబంధనలు:**ప్రభుత్వ నిబంధనలు, ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి.నిషేధిత జంతువుల వధపై నిషేధం.చట్టప్రకారం నిషేధించబడిన జంతువుల రవాణా, నిల్వ, వధను పూర్తిగా నిషేధించడం జరిగింది. ఈ నిబంధనను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి.ప్రభుత్వ అనుమతి లేని ఏ ఇతర బహిరంగ లేదా ప్రైవేట్ ప్రదేశాలలో జంతువుల వధను నిర్వహించరాదు. జంతువుల రవాణా, వధకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన అవసరమైన అన్ని అనుమతులు, పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలి. ప్రజా శాంతి భద్రతలకు మరియు మత సామరస్యానికి భంగం కలిగించే ఎలాంటి చర్యలకైనా పాల్పడకూడదు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదు. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయి. సమాజంలో ఎక్కడైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా, లేదా పైన పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం అందినా... వెంటనే ఆ విషయాన్ని పోలీసులకు చేరవేయాల్సిందిగా కోరడమైనది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ, పోలీసు శాఖకు సహకరిస్తూ బక్రీద్ పండుగను అత్యంత శాంతియుత వాతావరణంలో, సంతోషంగా జరుపుకోవాలని నంద్యాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఆళ్లగడ్డ డీఎస్పీ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం

**నంద్యాల క్రైం, మే 20,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు రాబోవు బక్రీద్ పండుగ సందర్భంగా ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఆళ్లగడ్డ ఎస్ డి పి ఓ టౌన్ పీఎస్ అధ్యక్షతన బుధవారం శాంతికమిటీ సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో అల్లగడ్డ పట్టణానికి చెందిన అన్ని వర్గాల కమ్యూనిటీ పెద్దలు, మత పెద్దలు, గౌరవ ప్రముఖులు పాల్గొన్నారు. సమావేశంలో బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవడం గురించి చర్చించడమైనది. పట్టణంలో మత సామరస్యాన్ని, శాంతి భద్రతలను కాపాడటానికి పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని పాల్గొన్న



వారందరూ హామీ ఇచ్చారు. పండుగను ఎవరికీ ఇబ్బంది కలగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన



మార్గదర్శకాలను పాటించాలని అధికారులు ప్రజలకు సూచించారు. పండుగ సజావుగా జరిగేందుకు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com